
ఈనాడు గుంటూరు

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

ఖజానాకు చిల్లు



రూ.కోట్ల నిధులు గల్లంతు
ఇంటి దొంగల పనిగానే గుర్తింపు
బాధ్యులపై చర్యలకు మీనమేషాలు
కార్యాలయాల్లో సిబ్బంది చేతివాటం

ఈనాడు, అమరావతి

ఖజానా శాఖలో కొందరు ఉద్యోగులు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నా ఉన్నతాధికారులకు చీమకుట్టినట్లు ఉండటంలేదు. ఇంటి దొంగలను గుర్తించి భరతం పట్టే విషయంలో ప్రభుత్వం మెతకవైఖరిని అవలంభిస్తోంది. గుంటూరులోని జిల్లా ఖజానాశాఖ కార్యాలయంలో ఇటీవల ఎస్‌టీఓ స్థాయి అధికారి ఒకరు రూ.10 లక్షల నిధులను ఓ ప్రైవేటు వ్యక్తి ఖాతాకు మళ్లించి దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలినా ఇప్పటి దాకా ఆ ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేమంటే విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇంతకు ముందే తెనాలి సబ్‌ట్రెజరీ కార్యాలయంలో చిరుద్యోగి ఏకంగా రూ.1.20 కోట్లు బినామీ ఖాతాలకు మళ్లించి అక్రమాలకు పాల్పడినట్లు నిగ్గుతేలింది. కృష్ణా జిల్లా మచిలీపట్నం సబ్‌ట్రెజరీ కార్యాలయంలో రూ.75 లక్షలు మాయమైనట్లు అక్కడ కేసు నమోదయ్యింది. విధి నిర్వహణలో మిగతా 15లో

అమరావతి.. ఆత్మీయత



విజయవాడలో జనానికి అభివాదం చేస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఉప రాష్ట్రపతి హోదాలో తొలిసారి రాజధానికి వెంకయ్య

అడుగడుగునా జనం జేజేలు

ఉప రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా రాజధాని గడ్డపై కాలుమోపిన వెంకయ్యనాయుడుకు ప్రజలు జేజేలు పలికారు. శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయంలో దిగిన వెంకయ్యకు గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబునాయుడు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు, చిన్నాపెద్దా తేడా లేకుండా సుమారు 23 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా నిల్చొని పూలవర్షం కురిపించారు. అనంతరం వెలగపూడిలో వెంకయ్య ఆత్మీయ సత్కారం అందుకొన్నారు.



మధ్య పేజీల్లో

ఆలపాటి.. అభివృద్ధికి చిరునామా 13

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈషు).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ యోగమంత్ర (ఉ. 6:00)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
★ అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
★ డా.ఈటీవి - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
★ మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
★ హోమియో (మ. 2:00)
★ ఆయుష్ (మ. 2:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా. 9:00, 11:00)
★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: **కాలాంతకులు** (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: **ఇరుగు – పొరుగు** (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాటినీ: **నువ్విలా** (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: **హేమాహేమీలు** (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: **ప్రజానాయకుడు** (కృష్ణ, కాంచన), 10-00: **అపురూపచిత్రాలు:** నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) –** ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్స్ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు –** టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్ –** వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ –** సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు –** బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్ –** బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) –** మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సర అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **మధ్యాహ్నం:**01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

ప్రైవేటు పాఠశాల బస్సు దహనం



కాలిపోయిన బస్సు

దైద(గురజాల), న్యూస్‌టుడే : మండలంలోని దైద గ్రామంలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల బస్సును గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి సమయంలో తగులబెట్టారు. శ్రీరామపురం రోడ్డులోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన బస్సు గురువారం సాయత్రం 5 గంటల సమయంలో గురజాల నుంచి విద్యార్థులను తీసుకొని దైద గ్రామంలో దించేందుకు వెళ్లింది. తిరిగి శుక్రవారం ఉదయం గ్రామం నుంచి పిల్లలను గురజాలకు తీసుకువచ్చేందుకు ఆ రాత్రి బస్సును అక్కడే ఉంచారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బస్సును తగులబెట్టారు. ఇది ఆకతాయిలు చేసిన పనేనా లేక కావాలని ఎవరైనా బస్సును తగులబెట్టారా అన్న విషయాలు తెలియాల్సి ఉంది. పాఠశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు ఈ ఘటనపై గురజాల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై సురేష్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డెంగీతో మహిళ మృతి

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరుకు చెందిన మహిళ(60) డెంగీతో శనివారం మృతిచెందింది. సదరు మహిళకు ఇటీవల ఇంటి వద్ద దోమలు కుట్టడంతో జ్వరం వచ్చింది. మాత్రలు వేసుకున్నా ఎంతకీ జ్వరం తగ్గకపోవడంతో చూపించుకోవడానికి హైదరాబాద్‌లో ఉన్న కుమారుని వద్దకు వెళ్లింది. అనంతరం అక్కడ ప్రయివేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం వైద్యులు డెంగీగా నిర్ధారించి చికిత్సలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె మృతిచెందింది. ఈపూరులో దోమల సమస్య ప్రమాదకరంగా ఉంది. ఇటీవల గ్రామానికి చెందిన ఇద్దరికి దోమల కారణంగా కాళ్లువాచి ఇన్‌ఫెక్షన్ సోకడంతో శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



మృతిచెందిన వృద్ధురాలు

నల్లూరుపాలెం(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే : రేపల్లె మండలం నల్లూరుపాలెంలో గుర్తుతెలియని వృద్ధురాలు మృతిచెందినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. వేరు శనగకాయలు విక్రయించేందుకు గ్రామంలో శనివారం తిరుగుతూ వృద్ధురాలు ఒక్కసారిగా కిందపడడంతో తలకు గాయమైందన్నారు. గమనించిన స్థానికులు ఆమెను చెట్టునీడకు చేర్చి 108 వాహనానికి సమాచారం అందించారన్నారు. ఘటనా స్థలానికి చేరుకొన్న సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారని పేర్కొన్నారు. మృతురాలికి సుమారు 60 నుంచి 65 ఏళ్ల వయసుంటుదని ఆమెకు సంబంధించి ఎటువంటి వివరాలు లభించలేదన్నారు. కర్లపాలెం, చందోలు, బాపట్ల గ్రామాలకు చెంది ఉంటుందని భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. భౌతికకాయాన్ని రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం శవాగారంలో భద్రపరిచామని, వీఆర్వో విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చిన్నారితో పాటు తండ్రి ఆత్మహత్య

- పొందుగల కృష్ణానది వద్ద మృతదేహాలు
- మోర్జంపాడు గ్రామస్థులుగా గుర్తింపు

పొందుగల (దాచేపల్లి), న్యూస్‌టుడే : కుటుంబ కలహాలు, సమస్యల నేపథ్యంలో ఐదేళ్ల చిన్నారి చేత పురుగుల మందు తాగించిన ఆ తండ్రి..అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన దాచేపల్లి మండలం పొందుగల కృష్ణానది వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు వీరిద్దరి మృతదేహాలను గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మాచర్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన భవనం నాగిరెడ్డి(40)కి గోవిందాపురం గ్రామానికి చెందిన పద్మావతితో 16 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు విజయరాజశేఖరరెడ్డి మూడో తరగతి చదువుతుండగా.. కుమార్తె దుర్గాశ్రావణి (5) ఒకటో తరగతి చదువుతోంది. ఈ వ్యవసాయ కూలీ కుటుంబం పదేళ్లుగా మోర్జంపాడులో ఉంటున్నారు. కుటుంబ సమస్యలు, కలహాల నేపథ్యంలో నాగిరెడ్డి తన కూతుర్ని తీసుకొని పొందుగల వెళ్లాడు.



తండ్రి, కుమార్తె మృతదేహాలు

అక్కడ శీతల పానీయంలో పురుగుల మందు కలిపి తొలుత చిన్నారితో తాగించాడు. ఆ తర్వాత తాను తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఒడిలో పడుకుని తనువు చాలించిన ఆ చిన్నారి చూసిన గ్రామస్థులు కంటతడి పెట్టుకున్నారు. గురజాల సీఐ అళహరి శ్రీనివాసరావు, దాచేపల్లి ఎస్సై కట్టా ఆనంద్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ఇద్దరి మృతదేహాలను పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాలను గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

గ్రామంలో విషాదం

మోర్జంపాడు(మాచవరం), న్యూస్‌టుడే : మోర్జంపాడుకు చెందిన చెందిన భవనం నాగిరెడ్డి(40), అతని కుమార్తె దుర్గా శ్రావణి(5) శుక్రవారం దాచేపల్లి మండలం పొందుగల వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో శనివారం మృతుడి కుటుంబం వద్ద విషాదఛాయలు నెలకొన్నాయి. భార్య పద్మ, కటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు. గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు. గురజాల ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్షలు నిర్వహించి మృతదేహాలను స్వగ్రామానికి తీసుకువచ్చారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

చాగంటికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



చాగంటి శ్రీనివాసరావు

మానుకొండవారిపాలెం (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం మానుకొండవారిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చాగంటి శ్రీనివాసరావు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. సెప్టెంబరు 5న రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతుల మీదుగా చాగంటి పురస్కారాన్ని అందుకోనున్నారు. వృత్తి పట్ల అంకితభావంతో పని చేసే చాగంటి శ్రీనివాసరావుకు గతంలో జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. ఆటపాటలతో చిన్నారులకు విద్య నేర్పించడంతో పాటు మూతబడిన పాఠశాలకు తిరిగి పూర్వవైభవం తెచ్చిన చాగంటి కృషికి పలు సంస్థలు కూడా అవార్డులు అందించాయి. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాసరావును చిలకలూరిపేట ఎంఈవో కె.లక్ష్మి శనివారం అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కంది మళ్ళ పరమేశ్వరరావు, సిద్దిక్ అభినందించారు.

బెత్లహాం యాత్రకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: పవిత్ర బెత్లహాం యాత్రపై ఆసక్తి కలిగిన క్రైస్తవ సోదరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి షేక్ అషిరి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎనిమిది రోజుల పాటు జరిగే యాత్ర విజయవాడ నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. రూ.87 వేలు ఖరయ్యే ఈ యాత్రకు, ప్రభుత్వం రూ.3 లక్షలలోపు ఆదాయం కలిగిన వారికి రూ.40 వేలు, రూ.3లక్షలకు పైబడి ఆదాయం ఉన్నవారికి రూ.20 వేలు రాయితీ ఇస్తుందని వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు క్రైస్తవ మత, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో www.christianminorities.ap.nic.in వెబ్‌సైట్‌లో రిజిష్టర్ చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 0864-5274069ను సంప్రదించగలరు.

ఈడే మురళీకృష్ణ జన్మదిన వేడుకలు

బ్రాడీపేట, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లాధ్యక్షుడు ఈడే మురళీకృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాడీపేటలోని నిర్మల్‌హృదయ్ ఆశ్రమంలోని వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరంతరం వారికి శుద్ధ జలం అందించేందుకు విరాళాలు ఇచ్చారు. సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొని మురళీకృష్ణకు కేకు తినిపించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.శంకరరావు, తెదేపా నాయకులు సి.సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, కెకె తదితరులు హాజరయ్యారు.



ఈడే మురళీకృష్ణకు కేకు తినిపిస్తున్న సినీ నటుడు సుమన్, తదితరులు


తల్లీ.. ఈ కోతలెందుకు?

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే

ప్రకృతిలో మరే జాతిలోనూ లేదు. ఏ జీవిని చూసినా.. తల్లి గర్భంలో బిడ్డ ఎంత సహజంగా పెరుగుతుందో, అంతే సహజంగా బయటకొచ్చి పడుతుంది. దీని కోసం కృత్రిమంగా శస్త్రచికిత్స చేసి పిల్లలను బయటకు తియ్యటమన్నది ఒక్క మనుషుల్లోనే చూస్తున్నాం. చూడటమే కాదు.. ఎవరైనా సహజంగా బిడ్డను కన్నారంటే చిత్రంగా చెప్పుకునే వైపరిత్యానికీ చేరుకున్నాం మనం. సిజేరియన్ అంటే అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునే విధానం. కానీ మనం అనవసరంగా, అడ్డదిడ్డంగా సిజేరియన్లను ఆశ్రయిస్తున్నామంటే లేనిపోని విపరిణామాలను కొని తెచ్చుకోవటమే. వాస్తవానికి గతంలో పట్టణాలకే పరిమితమైన ఈ జాడ్యం తాజాగా పల్లెలకు వ్యాప్తి చెందడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గణాంకాలను పరిశీలించినప్పుడు పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో 50 శాతానికి మించి కూడా సిజేరియన్లు జరిగినట్లు తెలుస్తోంది.

పల్లెల్లోనూ 50 శాతానికి మించి సిజేరియన్లు

సహజ ప్రసవమే సుఖం



గ్రామీణ ప్రాంతాల్లో..



గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణుల్లో ఎక్కువ మంది పొలం పనులకు వెళ్లే వారే ఉంటారు. ఇంటి పనులు వారే చక్కదిద్దుకుంటుంటారు. దీనివల్ల బరువు పెరగకుండా, ఊబకాయం రాకుండా నివారించవచ్చు. వీరికి శ్రమను తట్టుకునే శక్తి, సామర్థ్యాలు పెరుగుతాయి. రోజూ శారీరక శ్రమ వల్ల ఈ లాభం చేకూరుతుంది. దీనివల్ల పరిస్థితి సహజ కాన్పునకు అనువుగా తయారవుతుంది. అయితే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏప్రిల్ నుంచి జూన్ వరకు విడుదల చేసిన గణాంకాలను పరిశీలించినప్పుడు వాస్తవం అందుకు భిన్నంగా ఉంది. పల్లెల్లోనూ సిజేరియన్స్ పెరగడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏమి చెబుతోంది?

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ఏ ప్రాంతంలోనూ సిజేరియన్లనేవి నూటికి 15 కంటే మించకూడదు. అంతకు మించి జరుగుతున్నాయంటే ఎక్కడో తప్పు జరుగుతోందని, దాన్ని కచ్చితంగా చక్కదిద్దాల్సిందేనని అర్థం. అదే సమయంలో ఏ ప్రాంతంలోనైనా 5 శాతం కంటే తక్కువగా జరుగుతున్నాయంటే అక్కడ ప్రజలకు సిజేరియన్ వంటి కీలకమైన, అత్యవసరమైన ప్రాణ రక్షణ వైద్య సదుపాయాలు అందుబాటులో లేదేమోనని చూడాల్సిన అవసరం కూడా ఉంటుంది. అందుకే సిజేరియన్లు 5-15 శాతం మధ్యే ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ భావిస్తోంది. మన అమరావతిలో ఇది 50 శాతం ఉండటమే ఆందోళనకు గురి చేస్తోంది.

నక్షత్రాలూ, ముహూర్తాలూ!

మంచి ఘడియలో పుట్టిన బిడ్డకు దివ్యమైన భవిష్యత్తు ఉంటుందని నమ్ముతూ, ముహూర్తాలు పెట్టించుకుని మరీ సిజేరియన్ చేయించుకునే వారి సంఖ్య ఎక్కువ ఉంటోంది. అలాగే మరికొందరు ఏదో ఒక ప్రత్యేక తేదీని ఎంచుకుని, ఆ రోజే శస్త్రచికిత్స చేయాలని వైద్యులను వేడుకొంటున్నారు. ఈ ధోరణుల వల్ల సిజేరియన్ల సంఖ్య పెరగడానికి ఒక కారణమని వైద్యులు తెలుపుతున్నారు.

సహజ ప్రసవాలతో ప్రయోజనాలెన్నో..

– ఆచార్య ప్రభావతి, సర్వజనాసుపత్రి, గుంటూరు

సహజ కాన్పుతో పొట్ట మీద కోత, మచ్చలుండవు. చాలా త్వరగా కోలుకుంటారు. బిడ్డకు సత్వరమే పాలివ్వటం ఆరంభిస్తారు. సహజ కాన్పు అయిన స్త్రీలు వెంటనే పసిబిడ్డతో, కుటుంబంతో ఎంతో సంతోషంగా ఉంటున్నారని అధ్యయనాల్లో గుర్తించారు. బిడ్డల్లో రోగనిరోధక శక్తి బాగుంటుంది. అదే సిజేరియన్ అయితే కొన్ని రోజుల వరకూ కూడా కదల్లేకపోవటం, నొప్పి వంటి సమస్యలుంటాయి. గాయాలు మానటానికి కొన్నిసార్లు ఒకటి రెండు నెలలు కూడా పట్టొచ్చు. ఒకసారి సిజేరియన్ చేస్తే రెండోసారీ సిజేరియన్ అయ్యే అవకాశాలు ఎక్కువ. దీర్ఘకాలంలో సమస్యలు ఎదురవుతాయి.

పీహెచ్‌సీ	ప్రసవాలు	సిజేరియన్స్ శాతం
వట్టిచెరుకూరు	44	56.8
యడ్లపల్లి	9	55.6
విశ్వేశ్వరం	76	55.3
సంగం జాగర్లమూడి	107	54.2
గణపవరం	113	53.1
మాచర్ల	145	53.0
కావూరు	75	52.0
కర్లపాలెం	110	50.9
కాకుమాను	55	50.9
చినమట్లపూడి	100	49.0
అప్పికట్ల	51	49.0
మోళ్లగుంట	92	48.9
నాదెండ్ల	105	48.6
కొచ్చెర్ల	68	47.0
వేమూరు	90	46.7
ముట్లూరు	22	45.5
పెదనందిపాడు	84	45.2
ధూళిపూడి	101	44.6
కొల్లిపర	144	44.4
పాండ్రపాడు	102	44.1
ముటుకూరు	65	43.1
కర్లపాలెం	110	42.7

ప్రతి సిజేరియన్‌పై నివేదిక

పల్లెల్లోనూ సిజేరియన్స్ ఎక్కువ జరుగుతుండటంపై జిల్లా పాలనాధికారి కోన శశిధర్ తీవ్రంగా స్పందించారు. ఇటీవల జరిగిన వైద్యాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనిపై ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోకపోవడం వల్లే ఈవిధంగా జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల ఒకటి నుంచి జరిగే ప్రతి సిజేరియన్‌పై నిశితంగా అధ్యయనం చేసి నివేదికలు ఇవ్వాలని డిప్యూటీ సివిల్ సర్జన్స్‌ను జిల్లా పాలనాధికారి ఆదేశించడం గమనార్హం. వ్యాపార కోణంలో సిజేరియన్ చేసినట్లు తేలితే సంబంధిత ఆసుపత్రి యాజమాన్యంపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటానని తేల్చి చెప్పారు.

సమైక్యతకు ఆటల పోటీలు దోహదం

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు ☛ నవోదయలో దక్షిణ భారత ప్రాంతీయ స్థాయి పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అప్పలనాయుడు

మద్దిరాల(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: ఆటలపోటీలు విద్యార్థుల్లో సమైక్యతా భావాన్ని పెంపొందిస్తాయని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు అన్నారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో శనివారం దక్షిణ భారత జవహర్ నవోదయ విద్యాలయాల(హైదరాబాద్ రీజియన్) ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం ద్వారా పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందుతాయన్నారు. అయితే ప్రస్తుత విద్యావిధానం మార్కులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నవోదయలో విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఆటల పోటీల పరిశీలకులుగా వచ్చిన తూర్పుగోదావరి జిల్లా నవోదయ-2 ప్రిన్సిపల్ గుణశేఖర్ మాట్లాడుతూ కబడ్డీ పోటీలు విద్యార్థుల్లో సోదర భావాన్ని, శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. నవోదయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి మాట్లాడుతూ దేశంలోనే సీబీఎస్ఈ సిలబస్ బోధించే విద్యాలయాలతో పోలిస్తే జవహర్ నవోదయాలు ఫలితాల్లో ముందున్నాయన్నారు. మద్దిరాల విద్యాలయ కేంద్ర ప్రభుత్వం అందించే కంప్యూటర్ ఎక్సలెన్సీ అవార్డును కూడా అందుకుందన్నారు. విద్యాలయ అభివృద్ధికి దివంగత సాధినేని చౌదరయ్య కుటుంబీకులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య మాట్లాడుతూ పోటీల్లో నాలుగు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన శ్రీకాకుళం, కర్నూలు, బిజాపూర్, మాండియా, మాహే, పాల్కాడ్, షిమోగా, క్లస్టర్‌లకు చెందిన అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికల జట్లు పాల్గొంటున్నాయన్నారు.

పోటాపోటీగా..

కబడ్డీ పోటీలు మొదటి రోజు శనివారం పోటీపోటీగా సాగాయి. అండర్-19 బాలుర విభాగంలో బిజాపూర్ జట్టుపై మాండ్యా జట్టు, షిమోగా జట్టుపై కర్నూలు జట్టు విజయం సాధించాయి. అండర్-17 బాలుర విభాగంలో షిమోగా జట్టుపై బీజాపూర్ జట్టు, అండర్-14 బాలుర విభాగంలో శ్రీకాకుళం జట్టుపై మాండ్యా జట్టు, బీజాపూర్ జట్టుపై కర్నూలు జట్టు గెలిచాయి.

మాచర్ల

ఉపాధి పనులపై డ్వామా పీడీ సమీక్ష

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై డ్వామా పులిశ్రీనివాసులు శనివారం సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయా విషయాలపై ఆయన చర్చించారు. పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అనంతరం పలు రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, ఏపీవోలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దంపతులకు సన్మానం

పెదకొదమగుండ్ల (కారంపూడి), న్యూస్‌టుడే : రెండు గ్రామాలలో ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న దంపతులను కాకానివారిపాలెం గ్రామస్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని పెదకొదమగుండ్ల పంచాయతీ పరిధిలోని కాకానివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ఎం.కోటేశ్వరి బదిలీపై అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామానికి వెళ్లగా, మిరియాలలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉన్న ఆమె భర్త కె.నాగరాజు.. అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా దంపతులిద్దరికి గ్రామస్థులు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి వారిని శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సుభాషిణి, భూషణం, కోదాటి సీతయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న గ్రామస్థులు, ఉపాధ్యాయులు

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

- ☛ వాడవాడలా భక్తజన సందడి
- ☛ మండపాల వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

మాచర్ల, న్యూస్‌టుడే: వినాయకచవితి పండగను పురస్కరించుకుని శుక్రవారం మాచర్ల పట్టణం, సమీప గ్రామ ప్రాంతాలలో ఉదయం నుంచే విగ్రహాలు ఏర్పాటుచేసిన చోట యువత ఉత్సాహంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొంది. చిన్నారులు నుంచి వృద్ధుల వరకు ఎంతో సంబరంగా జరుపుకునే పండుగ కావడంతో వాడవాడలా వినాయకుని ప్రతిమలు ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, పురపాలకసంఘం ఛైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ, మార్కెట్‌యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పలుచోట్ల వినాయకుని ప్రతిమల వద్ద ఏర్పాటుచేసిన పూజల్లో పాల్గొన్నారు. ఈ ఏడాది పురపాలక సంఘంలోను వినాయకుని విగ్రహం ఏర్పాటుచేశారు. ఛైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే పత్రి, వినాయక ప్రతిమల కొనుగోలు కోసం ప్రధాన వీధుల్లో జనం గుమిగూడారు.

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: వినాయక చవితి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా వీధుల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఉదయం నుంచే ప్రత్యేక పూజలు జరిపారు. యువత కేరింతలు కొడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. కొత్తపల్లిలో యువఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. యూత్‌సభ్యులు మూల రామకోటిరెడ్డి, రామ్‌రెడ్డి, అంజిరెడ్డి, అజిత్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాయవరం, జమ్మలమడక, కంభంపాడు, తాళ్లపల్లి, కొప్పునూరులో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో గణేష్ మండపాలను అలంకరించారు. కొత్తపల్లిలో యువ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారుచేయించిన శివలింగాకార లడ్డూ గ్రామస్థులను ఆకట్టుకుంటోంది. నిమజ్జన సమయంలో లడ్డూకు వేలంపాట నిర్వహిస్తామని ఈ సందర్భంగా యూత్ సభ్యులు తెలిపారు.

దుర్గి, న్యూస్‌టుడే : వినాయకచవితిని పురస్కరించుకుని మండలంలో శుక్రవారం సుమారు 40కు పైగా వినాయక మండపాలు ఏర్పాటు చేసారు. 5అడుగుల నుంచి 12అడుగుల వరకు ఉన్న వినాయక ప్రతిమలను గుంటూరు, మాచర్ల, పిడుగురాళ్ల, తెనాలి పట్టణాల నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చారు. గురువారం రాత్రివరకే విగ్రహాలను తీసుకు వచ్చి ముందుగా ఏర్పాటుచేసిన మండపాల్లో ఉంచారు. ఉదయాన్నే పురోహితులు పిలిచి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి ఇష్టమైన పత్రి, ఉండ్రాళ్లు పెట్టి మండపాల వద్ద కథను విన్నారు. ఈ కార్యక్రమాలను ఆయా గ్రామాల పెద్దలు, కమిటీసభ్యులు పర్యవేక్షించారు.

కారంపూడి, న్యూస్‌టుడే : వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజించారు. ఈ క్రమంలో వాడవాడలా వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు భక్తులు పూజలు చేశారు. మండలంలోని 15 గ్రామాల పరిధిలో 83 పందిళ్లు ఏర్పాటు చేశారు. కారంపూడిలో బాలగణేష్ యూత్, ఆర్యవైశ్య సంఘం, ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్, ఆటోనగర్ సెంటర్, అంకాళమ్మ గుడి సెంటర్, ఆదినారాయణకాలనీ, సుద్దగుంతల కాలనీల్లో ప్రత్యేక పందిళ్లను ఏర్పాటు చేసిన ఆయా కమిటీల సభ్యులు 21 రకాల పత్రాలతో పూజించారు. శనివారం రెండో రోజును పురస్కరించుకొని బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిమ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నరసరావుపేటకు చెందిన ప్రముఖ వైద్యుడు గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, శ్రీచక్రా సిమెంట్స్ మేనేజర్ సత్యనారాయణమూర్తిని కమిటీ సభ్యులు నాగారపు ఆంజనేయులు, కొత్తా నరసింహారావు, వల్లభొట్ల సుబ్బారావు, చింతా అనీల్ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఐదేళ్లుగా బాలగణేషుని సేవలో యువత

మండల కేంద్రం ఆర్యవైశ్య వీధిలోని బావి సెంటర్లో ఆ ప్రాంతానికి చెందిన విద్యార్థులు, పలు దుకాణాల్లో గుమాస్తాలుగా జీవనం సాగించే యువకులు ఒకటిగా చేరి బాలగణేష్ యూత్ పేరున ఐదేళ్లుగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తూ.. పూజలు, ప్రత్యేక అలంకారాలు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. పెద్దలిచ్చిన డబ్బులను దాచుకొని విద్యార్థులు.. గుమాస్తాలుగా అరకొరగా వచ్చే వేతనంతో గ్రామంలో పలు వ్యాపార సంస్థలు, స్థానికుల నుంచి విరాళాలు సేకరించి ఐదేళ్లుగా గణేష్ నవరాత్రులను నిర్వహిస్తున్నారు. యువకుల భక్తికి మెచ్చిన పెద్దలు హితోధికంగా సాయమందిస్తుండటంతో రెండేళ్లుగా అన్నదాన కార్యక్రమాన్ని సైతం చేపట్టారు.

రెంటచింతల, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం గణనాథుని వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన రెంటచింతలలో వాసవిమాత, వడ్డెరబావి కూడలి, రెంటాల ఆటోస్టాండు, సెయింట్ ఆన్స్ పాఠశాల, రైలుపేట, ఎర్రబాలెం, ఆనందపేట, ఆంజనేయ మాన్యం, రేగులమాన్యం, ఎస్టీకాలనీ, రామాలయం, ఆర్‌సీయం చర్చి ఎదురు వినాయక ప్రతిమలను ప్రత్యేక మందిరంలో ఏర్పాటుచేసి పూజలు చేశారు. ఆనందపేటలో కోలాటం, రెంటాల ఆటోస్టాండులో చిన్నారులచే పాట కచేరి ఏర్పాటుచేశారు. 11 గ్రామాలలో వంద వినాయక ప్రతిమలు వెలిశాయి. పాలువాయి, పాలువాయి జంక్షన్ గణపతి ఆలయాల్లోనూ సంప్రదాయబద్ధంగా వేడుకలు జరిగాయి. మిట్టగుడిపాడులో ముస్లిం సోదరులు గణపతి పూజలు చేశారు. శనివారం సత్రశాల కృష్ణానదిలో నిమజ్జనం ఊరేగింపులతో రెంటచింతల భక్తుల నినాదాలతో మారు మోగింది. సత్రశాలలో ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఐదు వరకే నదిలో నిమజ్జనానికి అనుమతి ఇస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ గోవర్ధన్, ఉపాధ్యక్షులు మల్లయ్య వెల్లడించారు. నిమజ్జన సమయంలో భక్తులు ఈతగాళ్లకు సహకరిస్తే ప్రమాదాలు జరగకుండా చూడవచ్చన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



పూజలో తెదేపా నేత చలమారెడ్డి





అడిగొప్పలలో కొనకంచి వారి వీధిలో, బస్టాండు సెంటరులో..



దుర్గి ఇందిరమ్మకాలనీలో..



గణపతిని పూజిస్తున్న దంపతులు



రెంటచింతలలో ధనగణపతి..



గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న విద్యార్థులు, గుమాస్తాలు



కొత్తపల్లిలో వినాయక విగ్రహం వద్ద యువఫ్రెండ్స్



గణపతికి మొక్కులు తీర్చుకుంటున్న కోలాటం బృందం

సీఎం సహాయనిధి పంపిణీ

మాచర్ల, న్యూస్‌టుడే: మాచర్ల మండల పరిధిలో శనివారం ముగ్గురికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు కొమ్మారెడ్డి చలమారెడ్డి బాధితుల బాధిత కుటుంబాలకు వీటిని అందజేశారు. మాచర్లకు చెందిన లక్ష్మీరాఘవమ్మకు రూ.1.34 లక్షలు, నారాయణమ్మకు రూ.85 వేలు, జమ్మలమడక గ్రామానికి చెందిన సుబ్బమ్మకు రూ.15వేలు అందించారు. మొత్తం రూ.2.34 లక్షల చెక్కులను ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, దుర్గ, సత్యం, శివపార్వతి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రైతుల సమస్యల పరిష్కారానికే గ్రామసభ'

జెట్టిపాలెం (రెంటచింతల), న్యూస్‌టుడే: అన్నదాతల సమస్యలను పరిష్కరించటానికే రైతుసేవలో రెవెన్యూశాఖలో భాగంగా గ్రామసభలు ఏర్పాటుచేస్తున్నట్లు తహశీల్దార్ జి. లెవీ అన్నారు. శనివారం మండలంలోని జెట్టిపాలెంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. రైతుల నుంచి 5 చుక్కల భూములపై, 8 డీకె పట్టాలకోసం, 6 అడంగల్ పేరు మార్పుకోసం వినతులు స్వీకరించినట్లు తెలిపారు. వీఆర్వో దేవేంద్ర పాల్గొన్నారు.

కోలగుట్లలో 13 అర్జీలు..

మండల పరిధిలోని కోలగుట్ల పంచాయతీ కార్యాలయంలో శనివారం రెవెన్యూ అధికారులు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. 13 మంది రెవెన్యూ సమస్యలను తహశీల్దార్ కె. శివన్నారాయణమూర్తి దృష్టికి తీసుకు వచ్చారు. అర్జీలను పరిశీలించి తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప తహశీల్దార్ తులసీరామ్, ఏఎస్ఓ నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

కారంపూడి, న్యూస్‌టుడే : మండలంలోని విద్యార్థులకు ఈనెల 31న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తున్నట్లు పేటసన్నెగండ్ల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మాన్‌సింగ్ నాయక్ పేర్కొన్నారు. 3, 4, 5 తరగతులకు చెందిన విద్యార్థులు మన పరిసరాలపై చిత్రలేఖనం, 6, 7 తరగతుల విద్యార్థులు తెలుగు బాషా పరిరక్షణ-నా బాధ్యత, 8, 9, 10 విద్యార్థులు బాషా పరిరక్షణకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 9652071410 సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన పట్టణ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కంభంపాడుకు చెందిన చప్పాల నరహరి ఓ దిన పత్రికలో సర్క్యులేషన్ పనిచేస్తున్నాడు. గ్రామం నుంచి మాచర్లకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా.. అదే సమయానికి మాచర్ల నుంచి పోలేపల్లికి కొండాబుడే ద్విచక్రవాహనంపై ఎదురెదురు రావడంతో రెండు వాహనాలు ఢీకొట్టాయి. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరుకు తీసుకెళ్లారు.





క్షతగాత్రులు నరహరి, కొండాబుడే

మాచర్ల

తెదేపాకు రాజీనామా ఉపసంహరణ

కోలగుట్ల(దుర్గి): తెదేపాకు రాజీనామా చేస్తున్నట్లుగా ఇటీవల ప్రకటించిన మండల పరిధిలోని కోలగుట్ల గ్రామానికి చెందిన దుర్గెంపూడి జానకిరమణ తన రాజీనామాను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. శనివారం మండల తెదేపా అధ్యక్షులు ఏచూరి రవి, పలువురు స్థానిక నాయకులతో కలసి కోలగుట్ల జానకిరమణ ఇంటికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. తన రాజీనామను ఉపసంహరించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తెదేపా నాయకులు కొనకంచి బాబు, ధర్మవరం సర్పంచి, ఉప సర్పంచులు చిరుమామిళ్ల మధుబాబు, వీరభద్రయ్య, ఎన్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇటీవల వినుకొండ సమీపంలో ఉమ్మడివరంలో బోరుబావిలో పడిన బాలుని గురించి అందరిలో ఒకటే ఉత్కంఠ. అందరి సమష్టి కృషితో బాలుడు మృత్యుంజయుడుగా బోరు బావిలోనుంచి తిరిగి వచ్చాడు. ఈ ఘటన అందరిలో చర్చనీయంశంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన తర్వాత బోరుబావుల వ్యవహారంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. బోరుబావులు మూసివేయకుండా ఉన్నట్లయితే వాటి సమాచారం తెలిపితే నజరానా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే ఇప్పటికీ అనేక గ్రామాల్లో తవ్వి వదిలేసిన బోరుబావులు అక్కడక్కడా దర్శనమిస్తూనే ఉన్నాయి.

బోరుబావులపై ఓ కన్నేయండి..!



ఇలాంటి బోరు గుంతలతో ప్రమాదం



రాయవరంలో బోరుబావిని పూడ్చివేస్తున్న తహశీల్దారు, గ్రామస్థులు

నివాసాల మధ్య పొంచి ఉన్న ప్రమాదం

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే

బోరుబావులు తవ్విన తరువాత నీరు పడకుంటే జాగ్రత్తలు తీసుకోవాలి. లేదా పూడ్చి వేయాలి. కానీ కేసింగ్ తొలగించి అలాగే వదిలివేయడం వల్ల ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికీ మండలంలోని పలు గ్రామాల్లో బోర్లు పడని చోట ఓ గోతాన్ని చుట్టి అలాగే వదిలేస్తున్నారు. వాటిని పూడ్చివేయకుండా అలాగే గోతాము చుట్టి రాయి పెట్టినందువల్ల భవిష్యత్తులో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తాళ్లపల్లి ప్రధాన రహదారి వద్ద ఓబోరుకు గోతాము చుట్టి వదిలేసిన వైనం

అధికారుల చొరవతో పూడ్చివేత

ఇటీవల మండలంలోని రాయవరంలో రెవెన్యూ అధికారుల గ్రామసభ జరిగింది. అక్కడి పంచాయతీ కార్యాలయ ఆవరణలోనే ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా బోరు తవ్వి వదిలేసిన గుంత ఉంది. దీన్ని గమనించిన తహశీల్దారు వెంకటేశ్వరరావు అప్పటికప్పుడు నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి ఆ గుంతను పూడ్చివేయించారు. మండలంలోని పలుగ్రామాల్లోని ఇళ్లకు సమీపంలోని పొలాలు, నివాసాల మధ్య ఇదే విధంగా బోరుబావులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూడ్చి వేయించాల్సిన ఆవశ్యకత ఉందని మండలవాసులు కోరుతున్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు



విగ్రహాలను ట్రాక్టర్ వద్ద అందిస్తున్న దృశ్యం

మాచర్ల, న్యూస్‌టుడే: వినాయకచవితిని పురస్కరించుకుని శుక్రవారం ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో వినాయక నిమజ్జనం ఎక్కడన్నది ప్రస్తుతం సమాధానం లేని ప్రశ్న. గృహాలలో గణనాథులని శనివారం నుంచి నిమజ్జనం చేస్తున్నారు. మాచర్ల పట్టణానికి సమీప ప్రాంతంలో సాగర్ కుడికాలువ ఉన్నా ప్రస్తుతం అందులో నీరు లేదు. చంద్రవంక వాగు సైతం ఎండిపోయింది. ఈ పరిస్థితుల్లో గృహాల నుంచి తీసుకువస్తున్న గణనాథులను నిమజ్జనం చేసేందుకు తెదేపా నాయకుడు ముళ్ల శ్రీనివాసయాదవ్ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా అంబేడ్కర్ కూడలిలో ట్రాక్టర్లు ఏర్పాటు చేయించారు. గృహాల నుంచి వచ్చే చిన్న వినాయకుని ప్రతిమలను ట్రాక్టర్ వద్ద అందజేస్తే సరిపోతుంది. వీటిని సాగర్‌కు తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు.

'గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటుచేయాలి'

రెంటచింతల, న్యూస్‌టుడే: వెనుకపడిన పల్నాడు అభివృద్ధి చెందాలంటే.. దాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిల భారత కన్నెకంటి హనుమంతు సేవా సంఘం అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు కోరారు. శనివారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పడితే విశ్వవిద్యాలయాలు, వైద్య కళాశాల వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. పల్నాడు ప్రాంతంలో అపార ఖనిజ సంపద ఉన్నందున ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడితే నిరుద్యోగ సమస్య నిర్మూలించవచ్చన్నారు. దీనివల్ల పండించిన పంటలకు గిట్టుబాటు ధర, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఉపాధి కల్గుతుందన్నారు. సమావేశంలో జాతీయ కార్యనిర్వాహక సంఘం అధ్యక్షుడిగా ఎన్. శ్రీనివాసరావు, కోశాధికారిగా టి. సత్యనారాయణకు నియామక పత్రాలు అందజేశారు.

'చెంచులకు అన్యాయం చేయొద్దు'

వెల్దుర్తి, న్యూస్‌టుడే: శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు పరిధిలోని రూ.10 లక్షల లోపు పనులు వస్తే చెంచులు చేసుకోవచ్చని ప్రత్యేక జీవో ఇచ్చారని శ్రీశైలం ఐటీడీఏ రాష్ట్ర గిరిజన కమిటీ అధ్యక్షుడు మల్లుస్వామి శనివారం వెల్దుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్దుర్తి మండలంలోని పలు చెంచు గూడాలలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక ద్వారా 26 రహదారులకు రూ. 2.02 కోట్లు నిధులు ప్రథమంగా పంచాయతీరాజ్ శాఖకు టెండర్ ప్రక్రియ ద్వారా పిలిచి అప్పజెప్పారన్నారు. చెంచులు పనులు ఆలస్యం చేస్తున్నారనే సాకు చూపి పంచాయతీరాజ్ శాఖ అధికారులు పనులు తిరిగి వారు దక్కించుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. చెంచులు కూలీ పని చేసుకుని సంపాదించిన సొమ్మును గూడెంలలో వేసుకునే రోడ్లకు వెచ్చిస్తే.. గుత్తేదారులు వచ్చి మేము పనులు ప్రారంభించనున్నామని చెప్పడం ఏ విధంగా న్యాయమని ఆయన ప్రశ్నించారు. వివిధ గ్రామాల వీటీడీఏ ప్రెసిడెంట్లు ఉడతల కొండలు, మల్లు కొండలు, మండ్లి లింగమ్మ, మండ్లి కొండలు, బైస్వామీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

మాచర్ల, న్యూస్‌టుడే: మదర్‌థెరిసా జీవితం నేటితరానికి ఆదర్శమని మదర్‌థెరిసా సంఘం అధ్యక్షులు అందుగుల చంద్రయ్య అన్నారు. మదర్‌థెరిసా జయంతి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం చర్చి మతగురువు మరియదాసు మాట్లాడుతూ.. మదర్ జీవితం ప్రపంచమానవాళికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాపిరెడ్డి, కిరీటిరెడ్డి, గంగామోహన్ తదితరులు పాల్గొన్నారు.



జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో స్థానిక ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థులు జెఎమ్‌జె వృద్ధాశ్రమంలో మదర్‌థెరిసా 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంచారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, హిందీ ఉపాధ్యాయుడు రవి, మట్టయ్య పాల్గొన్నారు.

మాచర్ల: మథర్ థెరిసా జయంతి కార్యక్రమం శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్న కాన్వెంట్ వద్ద ఉన్న థెరిసా విగ్రహానికి సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నకేశవరావు, జబీ, లయన్స్‌కు చెందిన చుండూరు వెంకటేశ్వర్లు, యాదవ శ్రీను, అల్లం వెంకటేశ్వరరెడ్డి, నవభారత్ ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం 500.10 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 500.10 అడుగులకు చేరింది. ఇది 115.47 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 627 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 627 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం నీటిమట్టం 782.80 అడుగులకు పెరిగింది. ఇది 21.64 టీఎంసీలకు సమానం. జూరాల, రోజాల నుంచి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచిపోయింది.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



లయన్స్‌క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ

మాచర్ల, న్యూస్‌టుడే: పర్యావరణానికి హని చేసే రంగులు, ఔషధాలు వినియోగించి వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేయవద్దని సేవాసంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాయి. శుక్రవారం ఉదయం మాచర్ల పట్టణంలో ప్రజలను చైతన్యపర్చడంతో పాటు, లయన్స్‌క్లబ్ ఆఫ్ పల్నాడు, వీఎన్ఆర్ ఫౌండేషన్, నవభారత్ ఫౌండేషన్, ఆర్యవైశ్య యువజన సంఘం తదితర సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుని ప్రతిమలు ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం వీటిని వాడటం పర్యావరణానికి కలిగే ఉపయోగాలను వివరించారు. అందంగా, ముస్తాబు పేరుతో రంగులు పూసిన వినాయకుడి విగ్రహాల తయారీని, వినియోగాన్ని అందరూ నియంత్రించాలని సేవా సంస్థల నిర్వాహకులు కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.







ఆర్యవైశ్య యువజనసంఘం ఆధ్వర్యంలో.. , నవభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. , మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్న నాయకులు

దుర్గి: మట్టిగణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే సంకల్పంతో నవ్యాంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన యువసేన దుర్గి మండల శాఖ శుక్రవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టితో తయారు చేసిన సుమారు వెయ్యికి పైగా వినాయక ప్రతిమలను ఉచితంగా తయారు చేసి అందజేసారు. ఆ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడు యాదలాపురం కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తమ సంఘం తరపున ప్రతి మండలంలో ఏటా ఇటువంటి కార్యక్రమం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దమ్మాల పాటి లక్ష్మీనారాయణ, మోదుకూరి హుసేన్‌బాబు, జీడిమళ్ల వెంకట్రామయ్య, యినగంటి కోటయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

THE EENADU WAY CLASSIFIEDS

EENADU CLASSIFIEDS

గుంటూరు

ఆదివారం 27 ఆగస్టు 2017

INDEX

BUSINESS SERVICES

బెల్దార్ పని (సిమెంట్ వర్క్స్) ప్లంబింగ్ వర్క్స్, కార్పెంటర్ వర్క్స్, ఐరన్ గ్రిల్స్, ఐరన్ వర్క్స్, పెయింటింగ్ వర్క్స్, రేకులు వేయటం, టైల్స్ వర్క్స్, ప్రహరి గోడలు కట్టడం, ఫెన్సింగ్ వేయటం ఇంటికి సంబంధించిన ఏ పనైనను కాంట్రాక్టు తీసుకొని చేయబడును. 94907 84089.

BUSINESS OFFER

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

BUILDING & CONSTRUCTION

మీ ఇంటిని మరియు ఏ ఇతర కట్టడాలైనా పూర్తి క్వాలిటీతో కట్టించబడును. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వబడును. ✆ 77805 69091, 97034 19192.

పాత బిల్డింగ్స్ పగులగొట్టబడును. పాత దర్వాజాలు, కిటికీలు, సిమెంట్/ఐరన్ రేకులు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు పగులగొట్టబడును. Ph. 97032 90782, 97004 42419

మీరు ఇల్లుకట్టుకోదలచారా! ఆగండి మేముకట్టిస్తాం. అతి తక్కువ ధరలో నాణ్యమైన మెటీరియల్‌తో మీకు ఇష్టమైన రీతిలో కట్టిస్తాం ఫుల్‌ఫినిష్ SFT-1600 సెమి ఫినిష్ 1400SFT సంప్ర॥ సాయిదేవ కన్‌స్ట్రక్షన్స్ ✆ 9849118555, 8555863999.

పాత దర్వాజాలు, కిటికీలు, సిమెంట్/ఐరన్ రేకులు కొని అమ్మబడును. పాత బిల్డింగ్‌లు/పెంకుటిల్లు/రేకుల షెడ్లు నేలమట్టం చేయబడును సెల్లార్‌తో. ✆ 99639 37994

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటో నెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్ కిచెన్, చిమ్నీ + Hobs, Vijayawada: 98494 23555/ Guntur: 98661 56677

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఈనాడు క్లాసిఫైడ్స్

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ ఓల్డేజి హోమ్ వృద్ధులకు, వికలాంగులకు, మంచి భోజనం+ సౌకర్యమైన వసతి కలిగిన ఓల్డేజి హోమ్ గుంటూరు svn కాలనీ నందు కలదు. 96664 45772.

REAL ESTATE

రాజధాని ప్రాంతంలో CRDA వారు రైతులకు డ్రా ద్వారా ఇచ్చిన రెసిడెన్సియల్, కమర్షియల్, విల్లాస్ ప్లాట్స్ అ/కొ డైరెక్ట్ పార్టీతో స్పాట్ సెటిల్‌మెంట్ చేయబడును. నాగార్జున రియల్‌ఎస్టేట్, తుళ్ళూరు. ✆ 80083 36995.

FLAT FOR SALE

Fully Finished 2BHK Flat 1361.Sft 3rd Floor Sri Ganesh Residency, Pattabhipuram 1st Lane, Guntur. ✆ 77022 84565, 99596 92597.

తెనాలి– చెంచుపేట, అమరావతి ప్లాట్స్ ఉడా ఆఫీసు దగ్గర, (పార్కు ఎదురుగా) శ్రీ వెంకటేశ్వర స్వామిగుడి రోడ్, 20'x65' = 144 చ॥గ॥, ఫ్లాట్ అమ్మబడును. 9441204532/ 8074410420



LAND FOR SALE

దుగ్గిరాల మండలం, "పేరుకలపూడి గ్రామం వద్ద" 60 సెంట్లు మెట్ట పొలము అమ్మబడును. ✆ 98487 40474, 90101 67053.

వరి పండు మాగాణి పొలాలు - చీరాలలో 6 ఎకరాలు తారురోడ్డు ప్రక్కన అమ్మకమునకు కలదు. & తెనాలి దగ్గర మండూరు గ్రామములో 2 ఎకరములు అమ్మకమునకు కలదు. Contact Ph: 9490776553, 9437189609.

32 ఎ॥ కిన్నో ఆరేంజ్ తోట డైలీ ఫాం షెడ్ (50) ఫాం హౌస్, వర్కర్ క్వార్టర్స్, 2 బావులు, కాలువ ఫెన్సింగ్, కరెంట్, రోడ్డు కలవు. NH 44 నుండి 12 KM, జోగులాంబ గద్వాల జిల్లా నుండి 7 KM, Cell 9949789172, 9885904363.

PLOT FOR SALE

Guntur, J.K.C College Road, Bavisya Gold Road 1st lane, 950 sqryrds (483+467) width Road Facing 110X81 length site for Sale. Ph: 84640 86844, 88977 61287.

Chilakaluripet, opp bus-stand road, krisnareddy donka, 193.6+193.6=388, sqryrds site for sale. Ph: 84640 86844, 88977 61287.

Chilakaluripet, 9th lane, Pandaripuram, East n West Facing, 145.2 sqrydrs, site for sale. Property tax n power bills regular pay. Ph: 84640 86844, 88977 61287.

ఫిరంగిపురం ఇస్కాన్ టెంపుల్ దగ్గర మెయిన్‌రోడ్డు ఫేసింగ్‌లో 600 చ.గ. గజం 4200/- లకే అమ్మకమునకు కలదు. ✆ 95506 76999.

మంగళగిరి దగ్గర, ఆత్మకూరులో, 100 చ.గ. ప్లాట్లు- 2 మరియు ఎర్రబాలెంలో ఇళ్ళమధ్య 200 చ.గ.లు అమ్మబడును. సంప్ర: ✆ 81423 47842.

65 వేలకే 60 గజాలు. గుంటూరు శ్రీశైలం హైవే, పెద్దడోర్నాల హైవే ఆనుకొని, EMI/ స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయంతో కలవు. ✆ 99489 91037.

TOLET

6000 Sqft covered shed in nawluru, Industrial/Godown use, 2BHK G/F House, 3500 Sqft with two stored building mangalagiri. ✆ 90140 73322.

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 7/1 పద్మావతి ప్లాజాలో G+3 ఫ్లోర్లు, APX 4000 గ॥జ॥ షాపులకు, ఆఫీసులకు అద్దెకు, సెల్లారు, లిఫ్ట్ ఉన్నది. 92912 44655, 0863 2353648.

గుంటూరు గుజ్జనగుండ్ల సెంటర్‌లో కొత్తభవనము GF460 sft, 1st F 600 sft, 2nd F 600 sft అన్ని రకాల బిజినెస్‌లకు, అద్దెకు, లిఫ్ట్ సౌకర్యం కలదు. 94407 97654.

SECONDS SALE

Acలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషన్, ఎయిర్ కూలర్, ఎలక్ట్రికల్, మోటార్స్, గ్రీజర్, ఐరన్ ఎలక్ట్రికల్ ఐటమ్స్, ఏ కండిషన్‌లో ఉన్న కొనబడును. ✆ 97040 78063, 90633 13224.

JOBS

Customer Care Jobs in Call Centers Q. Int-PG, Age 19-30, G: M/F, Lang Eng, Hin, Tel, Sal+Inc. 9800/-(pm). ✆ 97040 96122

Wanted Lady Receptionists, Physiotherapists and Staff Nurses (ANM or GNM). Contact: Amaravathi Road, Guntur. 99121 31401.

గుంటూరులోని ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు G.M, లేడీ రిసెప్షనిస్ట్, నార్త్ఇండియన్ మెను చేయుటకు వంటవాళ్ళు, స్వీపర్స్, క్లీనర్స్ కావలెను. ✆ 0863-2347788, 97011 22555

ప్రముఖ ట్రావెల్స్‌లో కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన Telecallers ఇంగ్లీషు, హింది, తెలుగు, కన్నడ, తమిళం తెలిసిన వారికి ప్రాధాన్యత. ✆ 92465 50000, 98850 64732

అమెరికాలోని డాక్టర్ గారి ఇంటిలో 1సం॥ వయస్సు గల బాబును చూసుకొనుటకు, వంట చేయుటకు తెలిసిన 50-55 సం॥ల మధ్య అమెరికా వీసా గల స్త్రీ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 0019082978834.



AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

FOR SALE

గుంటూరు కేజన్ లెయర్ కోళ్ళ ఫారం నందు కోళ్ళ ఎరువు అమ్మకమునకు కలదు. ✆ 91773 93969.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

First Flight కొరియర్స్ Ltd. కం॥లో ఏరియాలు వారిగా ఫ్రాంచైజీలు కావలెను. Guntur 14/2 Arundalpet. Cont: 96768 68585/ 90006 99952.

BUSINESS OFFER

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

గణేష్‌నాగ కుటీర పరిశ్రమ 23 వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం తయారు అయినవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. గుంటూరు. ✆ 95056 88898

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్ర యోజన ధర: 299 ✆ 99087 03866

శ్రీ వాసవి కుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతిబొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008.

7 సం॥ నుండి గుంటూరు అరండల్‌పేటలో విజయవంతంగా సాగుతున్న ఆరోగ్యసంస్థ నందు పెట్టుబడి పెట్టి అత్యధిక లాభం ప్రతినెల పొందే అవకాశం. అగ్రిమెంట్ కలదు. ✆ 98499 89951

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

MLM లీడర్స్‌కు శుభవార్త. కేవలం రూ. 1200/-తో అద్భుత వ్యాపార అవకాశం. ప్రతిరోజు అపరిమితంగా సంపాదించుకొనే అవకాశం. సంప్ర॥ ✆ 91105 80059.

FOR SALE

గుంటూరులో ప్రముఖ Weight loss Centre అమ్మకంనకు కలదు. prime Locality మెయిన్‌రోడ్ 2000 sft ఫుల్లీఫర్నిష్డ్ విత్ మిషనరీ. ✆ 97035 77899.

9అడుగుల ఎత్తు ఫిల్లర్ బాక్సులు-120 sets 4 1/2 అడుగుల ఎత్తు ఫిల్లర్ బాక్సులు-120 sets అమ్మబడును. గుంటూరు-2 ✆ 98482 23494.

PACKERS & MOVERS

Sri Ganesh Packers & Movers, House Hold Goods, Packing & Shifting Local, all over INDIA, 24X7 Lakshmipuram, Gnt. ✆ 90328 38555.

Chowdary Packers & Movers Local & Non Local, All over India. Cont: 24 hrs, 5/2 Chandramoulinagar, GNT, Ongole. ✆ 98858 68402, 90307 70999.

ఉండవల్లి, సాయిబాబాగుడి ఎదురుసందు కోలాం సుబ్బారావు రోడ్డులో మా గ్రూప్‌హౌస్‌నందు 2 BHK ఫ్లాట్లు అద్దెకు కలవు. ✆ 98852 75769, 77992 22066.

విద్యానగర్ 1వ లైను R.K టవర్స్‌లోగల 3 B/R House No: 202 అద్దెకు ఇవ్వబడును. ✆ 94405 01827, 73967 39655.

నెహ్రూనగర్ 7వ లైనులో గ్రౌండ్‌ఫ్లోర్ నందు 2B/R హౌస్ అన్ని వసతులతో అద్దెకు కలదు. ఆర్యవైశ్యులకు మాత్రమే ✆ 94407 81183.

గుంటూరు, JKC రోడ్ వెంకటేశ్వర ప్లాటినమ్ అపార్ట్‌మెంట్ 2BHK Flat No:104 అద్దెకు ఇవ్వబడును. ✆ : 94924 67846.

బిల్డింగ్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. బ్రాడీపేట 4/18 అడ్డ రోడ్డులోని బిల్డింగ్‌లో II ఫ్లోర్ ప్రైవేటు ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. 89854 43132, 98858 11061.

గుంటూరు 6/2 అరండల్‌పేట D.No: 6-21-15లో తూర్పు ఫేసింగ్ 4 గదుల ఫ్యామిలీ పోర్షన్ మరియు సింగల్ రూము ఆఫీసుకు అన్ని వసతులతో అద్దెకి కలదు. ✆ 94412 65682, 94416 93236.

గుంటూరు లాడ్జిసెంటర్ విజయ హాస్పిటల్ ఎదురు సందు, కొరిటిపాడు ఆంధ్రాబ్యాంకు పక్క సందులో 2B/R ఇల్లు అద్దెకు ఇవ్వబడును. 99123 40549.

గుంటూరు బృందావన్‌గార్డెన్స్ 4వ లైన్‌లో బృందావన్ ప్లాజా అపార్ట్‌మెంట్ నందు 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ (2000 sft) అద్దెకు ఇవ్వబడును. సంప్ర. ✆ 81069 23811

కొత్తపేట, ఓల్డ్‌బ్యాంక్ రోడ్డులోని బ్రాహ్మణి హాస్పటల్ ప్రక్కన సాయిరామ్ అపార్ట్‌మెంట్స్ 1st ఫ్లోర్ నందు 2B/R ఇల్లు అద్దెకు కలదు. సంప్ర॥ 98666 86066.

గుంటూరు, బ్రాడీపేట 2/21 తూర్పు-ఉత్తరం కార్నర్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ చిన్న ఫ్యామిలీస్‌కు అద్దెకు కలదు. (వెజిటేరియన్స్) 81434 02377, 92464 85792.

గుంటూరు పట్టాభిపురం 3వ లైనులో ఇండిపెండెంట్ 2 బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు కలదు. సంప్రదించండి: 73825 10029.

గుంటూరు, గోరంట్ల Idea హాస్పిటల్ ఎదురు నూతనంగా నిర్మించబడిన లక్ష్మి ఐలీగేన్స్ అపార్ట్‌మెంట్‌లో 4th ఫ్లోర్ 2BHK, 1153 sft గల ఫ్లాట్ అద్దెకు కలదు. అడ్వ: 1200, 95818 51910, 91823 30937.

తెనాలి మార్కెట్ ఏరియా గాడి బావి సెంటర్‌లో గూడౌన్, షాపు అద్దెకు ఇవ్వబడును. ✆ 78429 38261, 92468 87731.

గుంటూరు శ్రీనివాసరావుతోట 4th లైను సంపత్‌నగర్ దగ్గర 3BHK నూతన భవనం ఫుల్లీఫర్నిష్డ్, ఇండిపెండెంట్ హౌస్ మంచినీరు, అన్ని వసతులతో అద్దెకు. 92916 43043.

గుంటూరు, విద్యానగర్ 1/4 లిటిల్ ఫ్లవర్ స్కూల్ దాటిన తరువాత ఫస్ట్ లెఫ్ట్, ఇండిపెండెంట్ హౌస్ నందు గ్రౌండ్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. 98855 21339.

COMMERCIAL

800 sft of commercial space for offices available in 1st floor, Surya Towers, 3rd lane, Pattabhipuram, Gnt. ✆ 94400 89617.

గుంటూరు కొత్తపేట శీలంవారి వీధి డోర్ నెం: 12-27-183 తూర్పు ఫేస్ 2 వీలర్ పార్కింగ్‌తో 20x30 కొలతలు విశ్వసాయిన్ మెడికల్ కాంప్లెక్స్ ప్రక్కన షాపు అద్దెకు కలదు. 99899 28019.

కొత్తపేట శివాలయం ఎదురు GF ఒక గది ల్యాబ్‌లకు, IFF రెండుగదులు రీడింగ్ రూమ్స్, ఆఫీసులకు కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. 97030 28445.

గుంటూరు అమరావతి రోడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ నందు గోడౌను విడివిడిగా కాని లేదా మొత్తంగా కాని అద్దెకు కలవు. కరెంట్ సదుపాయం కలదు. ✆ : 93979 18868.

గుంటూరు లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో KFC రెస్టారెంటు పైన 1450 sft (3d floor) ఆఫీసులకు అద్దెకు కలదు. లిఫ్ట్ సౌకర్యం 2nd ఫ్లోర్ వరకు మాత్రమే. ✆ 96762 61227.

గుంటూరు, రాజాగారితోట 3వ లైనులో గ్రౌండ్‌ఫ్లోర్(24x24 కొ॥) షాపు కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 98495 77180, 77025 68400.

గుంటూరు అరండల్‌పేట 5/4 లైనులో 500 sft GF గల షాపు కమర్షియల్ పరపస్, ఫుల్‌ఫినిష్ అద్దెకు ఇవ్వబడును. 91549 62777.

గోడౌన్ 7200 sft మరియు 70 HP పవర్‌తో నల్లపాడు మెయిన్‌రోడ్డు మీద క్రైస్తవ సెంటర్‌లో అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 93978 73519, 98852 46300.

గుంటూరు ఏటుకూరు బైపాస్ 12000 Sft గల గోడౌన్ కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. PVR Way Bridge ప్రక్కన. 81257 56100.

గుంటూరు అమరావతిరోడ్‌లో ఐదు అంతస్తుల గల భవనం పోరంలకు, కాలేజీలకు, స్కూళ్ళకు, గవర్నమెంట్ ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు, ఫంక్షన్ హాల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. 99499 64921.

గుంటూరు నగరాలు టిటికాంగనర్ 1వ లైనులో 750 చ॥అ॥ గ్రౌండ్, 750 చ॥అ॥ 1వ ఫ్లోర్ మరియు రాజేంద్రనగర్ 1వ లైను Pine wood అపార్ట్‌మెంట్ Flat no.1B 2150 చ॥అ॥ ఆఫీసులకు, బ్యాంకులకు, హాస్పిటల్స్, అన్ని కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. ✆ 96520 17171.

గుంటూరు అరండల్‌పేట 4/1 మెయిన్‌రోడ్డు నందు 1200 Sft 1st ఫ్లోర్ ఆఫీసులకు ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్‌లకు అద్దెకివ్వబడును. ✆ 92477 36844, 0863 2235925.

గుంటూరు డొంకరోడ్ మెయిన్ రోడ్ రామాలయం ఎదురు 1200 చ॥అ॥ 1వ ఫ్లోర్ అన్ని కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు గలదు. సంప్ర॥ 99599 48888.

అద్దెకు కలదు: శివరామ మెడికల్ ఖాళీ చేసిన విశాలమైన షాపు, D.No: 45-2-61, గ్రౌండ్ ఫ్లోర్, మెడికల్ కాంప్లెక్స్ దగ్గర, కొత్తపేట, గుంటూరు. ✆ 99486 66235.

ఒంగోలు ట్రంకురోడ్ మస్తాన్ దర్గా సెంటర్‌లో గల HZMN ప్లాజా G+4, 6,000 Sft లిఫ్ట్ సౌకర్యం గల ఈస్ట్ ఫేస్ కమర్షియల్ షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9849105999.



హాస్టల్ మంచాలు (Cots) అమ్మకమునకు కలవు. మంచి కండీషన్‌లో వున్నవి గుంటూరు. ✆ : 99494 11388.



Wanted Marketing Executives for VUDA Approved Venchers at Vizag & VUDA Approved Plots for Sale at Vizag. ✆ 81064 04040, 98660 72663.

Wanted Teacher/Lecturer's/ Tutors(M/F/Bipc Exp.0-6yrs) for IGNITE Education Pvt Ltd work from Home Avbl for Elegible. ✆ 77807 40835

Wanted One Exp. Driver with Badge and One Security Guard for Reputed Organisation. Cell.No: 78939 99352.

Wanted MSc, B.Sc, Exp Nursing Faculty (F) to Teach Nursing Students in Reputed College in Phirangipuram. Cell.No: 93922 31954.

Wanted Full time Accountant to work at Arundelpet, Guntur. Cont: 94409 96803, 93941 50472.

Wanted Teachers to Teach VI to IX Class.Biology/Physics/Telugu. Teja High School, Old Guntur. ✆ 90307 58757, 99665 52105.

Wanted Teachers to Teach Hindi VI to X Classes (Part/Full Time) Cont: G.K.R. Public School, Pattabhipuram, 1st lane, Gnt. 94937 65964.

Wanted Receptionist with Computer knowledge on Night shift in (Sleep Inn Guest Rooms) 3/2 Vidyanagar. ✆ 99639 44099/0863-2240224

Wanted Experienced LAB Technicians and ANM, GNM, Nursing Staff, Kanumuri Hospitals, Kothapet, guntur. ✆ 95055 52361.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Wanted Lab Technician, ANM, GNM, NURSE, Compounder, Receptionist, Supervisor Accomidation +. National Hospital, Narasimha Swamy Temple street, R.Agraharam, Guntur. 86861 53555.

Required a terminal Dealer with at least 2Years of Experience for a well-known, share/stock company 98661 12375.

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist (A.P) Ph: 81427 77617, 81427 77618.

Wanted Experienced Lady Teachers for 1st&2nd class Sri Oxford High School, Nehru Nagar, Guntur. 93464 03778.

Wanted Lady Accountant (married person) knowledge in Tally. Timings 10 to 7 pm. Please Contact Vasu Surgicals Women's College Road, Gnt. 99499 69512.

అరండల్‌పేట, లాలాపేట మూర్తి ప్యాషన్స్‌లోని శారీస్ మరియు జెంట్స్ విభాగంలో పనిచేయుటకు అనుభవం కలిగిన (M/F) సేల్స్‌మెన్, హెల్పర్స్ కావలెను. వాక్ చాతుర్యం గల వారికి ప్రాధాన్యత కలదు. ✆ 98858 44555.

గుంటూరు రింగురోడ్డు ప్రముఖ లగ్జరీ బ్యూటీపార్లర్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత. 99498 20009.

గుంటూరు నవభారత్‌నగర్‌లో ఉన్న మా సంస్థకు సూపర్‌వైజర్ కావలెను. Only లేడీ కావలెను. Q: 10th to డిగ్రీ ఆకర్షణీయమైన జీతం: 88854 37788.

మా సంస్థ హెర్బల్ ప్రోడక్ట్స్‌కు జిల్లాల వారిగా మండలాల వారిగా డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 81420 74499, 91334 45541.

రిట్రైర్డ్ ఉద్యోగులు, గృహిణులకు (P/F) గుంటూరులోని కార్పోరేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశం అ: ఇంటర్ టూ పి.జి. వ. 25-75 సం॥లు. జీతం+కమీషన్, పాన్‌కార్డు తప్పనిసరి. ✆ 98486 47051.

కొమ్మినేని ఎంటర్ ప్రైజెస్ ఆర్గరియుస్ డిస్ట్రిబ్యూటర్స్ Goal ఇంజన్ ఆయిల్స్ నందు పనిచేయుటకు ఇంజన్ ఆయిల్‌లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 96426 12495.

Hydలో 5 Star Hotelsలో, పిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. జీ: 12,000-14,500/- వ: 18-30, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 8187842675, 7702136673.

స్పాట్ జాయినింగ్ ! వెల్‌నెస్ సొల్యూషన్స్ సంస్థనందు B.Tech, M.B.A, డిగ్రీ అభ్యర్థులకి మీ అర్హతకి తగిన ఉద్యోగం P/T, F/T అవకాశాలు. ✆ 76759 76103, 91213 45970.

గుంటూరులో ప్రముఖ A/c హోటల్‌లో పనిచేయుటకు రూమ్ బోయ్స్, సర్వీస్ గర్ల్స్ హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. 85200 01199, 0863 2223399.

స్ఫూర్తి అకాడమీలో ఆర్థమెటిక్, రీజనింగ్ మరియు టాలీ చెప్పుటకు ఫ్యాకల్టీ కావలెను. ఆసక్తి గల వారికి ఫ్రీగా ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర 4/1, బ్రాడీపేట, గుంటూరు. 86390 224439.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

దైవసన్నిధానమ్ హిందూ మాసపత్రికకు రిపోర్టర్స్ మరియు మార్కెటింగ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర: 94946 06789.

విశ్వనాథ్ స్టూడియోలో Photo Shop పనిచేయుటకు ఆపరేటర్స్, హెల్పర్స్, ఫోటోగ్రాఫర్స్ చేసేవాళ్ళు కావలెను. ✆ 99499 29089.

ప్రముఖ బ్రాండెడ్ కిచెన్‌వేర్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్న ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. 94402 01060.

మా నూతన శాఖలో 36 (స్త్రీ/పు) ఉద్యోగాలు కలవు. జీతం: 9500/- + బోనస్ + ఇన్సెంటివ్. అర్హత: 10 - డిగ్రీ(పాస్/ఫె) 32 సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్, 14/3 అరండల్ పేట, గుంటూరు. ✆ 91609 96161

శ్రీ షిర్డి సాయిబాబా మందిరం నందివెలుగు (తెనాలి మం॥) గుంటూరు జి॥లో పనిచేయుటకు పూజారులు కావలెను. ఫోన్: 9849002690, 9550851476, 9618406222.

వివాహిత స్త్రీలకు ఉద్యోగ అవకాశము. 10th పాస్/ఫోటోషాప్/గుంటూరు లోకల్ ప్రాధాన్యత, వీడియో ఎడిటింగ్ ఉచితంగా నేర్పించి పార్ట్‌టైం జాబ్ ఇవ్వబడును. జీతం. 5k to 15k. T/C Apply. ✆ 90595 59651

గుంటూరు అమరావతి రోడ్డులోని ప్రముఖ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్, బ్యూటీషియన్స్, లేడీ టైలర్స్ కావలెను. ✆ 81429 77774, 81429 77768.

S.H.O. వైద్యసేవ సంస్థకు MLT/DMLT/B.Sc-MLTల్యాబ్ టెక్నీషియన్స్, D/B/M ఫార్మసీ, M.Sc.బయో/మైక్రో/న్యూట్రీషియన్ చేసినవారు, కాంపౌండర్స్, తెలుగు D.T.P. ఆపరేటర్స్ కావలెను. జీతం. 8-15వేలు, ఉచిత నివాస వసతి. సంప్ర. S.H.O, 2/1, బ్రాడీపేట, గుంటూరు-2. ✆ 98483 91212

Wanted: శ్రీశారదనికేతన్ పబ్లిక్‌స్కూల్ మార్చూరులో పనిచేయుటకు 2సం॥లు అనుభవం కల్గిన అకౌంటెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. ✆ 9603369980, 8341917495.

బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు పార్ట్‌టైం, ఫుల్‌టైం స్వర్వర్స్ లిక్కర్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వసతి + భోజన సౌకర్యం కలదు. సంప్ర: 70327 84260.

గుంటూరులో క్రైస్తవ బాలికల హాస్టల్‌లో వార్డెన్‌గా క్రైస్తవ మహిళ కావలెను. 25-45 సం॥ వారికి ప్రాధాన్యత. 9700565747

అమరావతిరోడ్డు హోసన్నమందిరం దగ్గర ప్రీతి ఎంటర్‌ప్రైజెస్ టైల్స్‌షాపు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన స్త్రీ/పురుషులు కావలెను. ✆ 82475 67818

Foton Decors, విజయవాడ సంస్థకు అనుభవం కల్గిన 3D స్టూడియో మాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూవీలర్ తప్పనిసరి. ✆ 93464 19999.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి, మంచిజీతం కలదు. వయస్సు: 30-50సం॥, చదువు: 10th-డిగ్రీ. నాలెడ్జ్. ✆ 9505124000/ 9505125000.

గుంటూరు ప్రముఖ హోమ్‌ఫుడ్స్ సంస్థనందు పనిచేయుటకు సేల్స్‌బాయ్స్/సేల్స్‌గర్ల్స్ కావలెను. వంటమనిషి కావలెను. ✆ 97016 77579, 90632 62906

రెలిగేర్ సెక్యూరిటీ సంస్థకు మార్కెటింగ్ సిబ్బంది 20 మంది కావలెను. జీ: 20,000/- వరకు. అ: ఏదైనా డిగ్రీ 89194 78526, 93933 93903.

Gnt కొత్తపేట అన్నా శ్రీనివాసు కళ్యాణమండపం ఎదురు మెడికల్ షాపులో పనిచేయుటకు M/F కావలెను. రిటైల్ ఉన్నవారికి ప్రాధాన్యత. అ: 10th. 92900 09959.

గుంటూరు పరిసర ప్రాంతాల నుండి కాలేజీ బస్సు నడుపుటకు హెవీ లైసెన్స్ 5 సం॥ కలిగి యుండి (అనుభవం) గల డ్రైవర్స్ కావలెను. 99899 90664, 98662 23338.

షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడీ కేర్‌టేకర్స్, నర్సులు, డ్రైవర్స్ ఆయాలు భార్యభర్తలు కావలెను. 9246585901/ 9391036931

గుంటూరు మంగళదాసునగర్ 3వ లైనులో 376 చ॥గ॥ స్థలము ఉత్తరపేసు అమ్మబడును. ✆ 94915 83679.

వాటర్ హీటర్స్, మిక్సీలు, గ్రైండర్లు, ఎలక్ట్రిక్ సామానులు రిపేరింగు చేయుటకు మెకానిక్స్ కావలెను. శ్రీలక్ష్మి ఎంటర్ ప్రైజెస్, స్టేషన్‌రోడ్, గుంటూరు. 81067 67675

గుంటూరులోని హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు, కాంపౌండర్స్, రిసెప్షనిస్ట్, ఆయాలు, ఫార్మసిస్ట్ కావలెను. 99499 64921.

గుంటూరులో మాస్టాల్స్ నందు పనిచేయుటకు పెద్దవారు మరియు యువకులు కావలెను. వ: 40-50 సం॥ నెలకు జీతం: 7500. ✆ : 76619 75414, 79936 53158.

కర్ణాటక రాష్ట్రంలోని హస్పేట్ దగ్గర కోళ్ళఫారంలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు కావలెను. ఫ్యామిలీస్‌కు ప్రాముఖ్యత వసతి కలదు. ఆకర్షణీయమైన జీతం ✆ 94489 92777, 88844 88122.

గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లో గల ప్రముఖ లేడీస్ బ్యూటీక్లినిక్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్స్, హెల్పర్స్ (లేడీస్ మాత్రమే) కావలెను. ✆ 92954 58759.

కంప్యూటర్ నాలెడ్జిగలవారు (లేడీస్) పార్ట్‌టైమ్‌గా పనిచేయుటకు కావలెను. ఆపిల్ డెంటల్ క్లీనిక్, ఓల్డ్‌క్లబ్‌రోడ్ కొత్తపేట, గుంటూరు ✆ 92467 70555.

టైల్స్ & శానిటరీ షోరూమ్ 4/5 అరండల్‌పేట, గుంటూరు నందు కంప్యూటర్ ఆపరేటర్ షోరూమ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ M/F కావలెను. 94945 36832.

శ్రీదేవి లేడీస్ హాస్టల్, బ్రాడీపేట 6/9 గుంటూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల లేడీ రిసెప్షనిస్ట్ కం అకౌంటెంట్ కావలెను. 94402 57700.

కృష్ణ కుమార్ ఆగ్రో ప్రొడక్ట్స్ బొంతపాడు, డొంకరోడ్‌లోని డాల్‌మిల్ మిషనరీ ఆపరేటర్ (డిప్లమో+ఇంటర్) అకౌంటెంట్స్-2 కావలెను. 98491 35609.

డి.టి.పి, ఫోటోషాపు, MS ఆఫీసు, డిజిటల్ మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారు రియల్ ఎస్టేట్ టెలికాలర్స్, మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ఆంధ్రారియాల్టీ 95336 62239, 95424 03066.

విజయలక్ష్మీబజాజ్ నందు గుంటూరులో జూనియర్ అకౌంటెంట్ (M)గా పనిచేయుటకు 2 సం॥ అనుభవం గల అభ్యర్థులు కావలెను. Tallyలో అనుభవం తప్పనిసరి, జీతం: రూ. 9000/-, ఇన్సెంటివ్స్, Age: 27 to 30, ది.28-8-17న మీ రెజ్యూమ్‌తో వాకిన్ ఇంటర్వ్యూ కొరకు 11Am to 5Pm హాజరుకాగలరు. సంప్ర॥ 92464 84677.

Front ఆఫీసులో పనిచేయుటకు టెలిమార్కెటింగ్ చేయుటకు Females కావలెను. ఆకర్షణీయమైన జీతం: 77999 99569, 77999 99193.

గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డులో గల ప్రముఖ హాస్పటల్ నందు పనిచేయుటకు G.N.M నర్సులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Ph: 88015 23999, 93907 36509.

EENADU THE WAY CLASSIFIEDS

అన్నపూర్ణ మ్యారేజెస్ గుంటూరు హెడ్ ఆఫీస్ మరియు తెనాలి బ్రాంచి ఆఫీస్ నందు Team Leaders, Branch Incharges గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Q: B.Tech/MBA. Age: 25 పైన సంప్ర॥ అరండల్‌పేట 7వ లైను, గుంటూరు. 96406 33359.

లతా మ్యారేజ్ లింక్స్ పొన్నూరు, అమరావతి ఆఫీసులలో పనిచేయుటకు మినిమం కంప్యూటర్ పరిజ్ఞానం గల స్త్రీ/ పురుష అభ్యర్థులు కావలెను. ✆ 94412 11749, 99492 84105.

లక్ష్మీపురం LIC ఆఫీస్ ఎదురు, Go Chaatiz రెస్టారెంట్‌లో పనిచేయుటకు పార్ట్ టైం సర్వీస్ బాయ్స్ పార్ట్ టైం సేల్స్ గర్ల్స్ కావలెను. సోమవారం నేరుగా సంప్ర. 73828 77888.

10th, ఇంటర్ పాస్ అయిన యువతీ, యువకులకు శుభవార్త DTP, మల్టీమీడియా, హార్డ్‌వేర్ కోర్సులలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును. 99850 20728.

కేబుల్ ఆఫీసులో కలక్షన్ చేయుటకు కలక్షన్ Boys అర్జెంటుగా కావలెను. గుంటూరు లోకల్ వారికి మాత్రమే. 98666 41902, 80746 40625.

మంగళగిరి మరియు పరిశర ప్రాంతాలలో Amazon పార్సిల్స్ Delivary చేయుటకు Delivary Boys కావలెను. Qly: 10th పాస్, 2 వీలర్+డ్రైవింగ్ లైసెన్స్+Android Mobile తప్పనిసరి. జీతం: 10500+500 Mobile+Petrol Convence. మంగళగిరి. ✆ 93913 45688, 88868 68447.

చదువుతో పనిలేదు లేడి టెలికాలర్స్ కావలెను. ఎక్స్‌పిరియన్స్ వారు నెలకు 10,000 సంపాదించవచ్చు హోమ్‌బేస్డ్ లేడి టెలికాలింగ్ కలదు. 96030 12444.

గుంటూరులోని ప్రముఖ బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు ఫెయిర్, గుడ్‌లుకింగ్, ఇంగ్లీష్ మాట్లాడ కలిగి Tally అకౌంటింగ్ నందు అనుభవం కలిగిన 30 సంవత్సరాలలోపు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించండి: System Professional Unisex Salon. 92461 71755.

కొత్తపేటలోని ప్రముఖ ల్యాబ్ నందు పనిచేయుటకు ల్యాబ్‌టెక్నీషియన్స్, శ్యాంపిల్ కలక్షన్ బాయ్స్ కావలెను. సంప్ర॥ 98665 59571, 72888 01003.

వంటమనిషి కావలెను. అన్ని రకముల వంటలు రుచిగా వండుటకు కావలెను. సంప్ర॥ కళాహౌస్ 2వ లైను సిద్దార్థ నగర్ KLP స్కూల్ రోడ్డు GNT. ✆ 93941 59909.

నరసరావుపేట శ్యామ్‌సంగ్ సర్వీస్ సెంటర్‌కు కంప్యూటర్ వర్క్ కొరకు ఇంగ్లీష్ వచ్చిన డిగ్రీ, స్త్రీ/పు, టెక్నీషియన్ (TV, Ref, Wsh, AC) కావలెను. 75694 74437.

శ్రీలక్ష్మి రాఘవేంద్ర హోమ్ కేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులకు, పెషెంట్లకు సర్వీస్, ఇంటి/ వంట /పిల్లలకు పనివారిని పంపగలము. సంప్ర: 90523 20665, 96423 52665.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP: 86390 00084/ 79937 04937/ TS: 8142322214/ 53.

క్లినిక్‌లో రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు స్త్రీలు/పురుషులు కావలెను. అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత. అశ్విని మెడికల్స్, రైల్‌పేట, గాంధీబొమ్మ ఎదురు, గుంటూరు. 92472 77188.

గుంటూరు మా ఆఫీసు నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. అర్హత: 10th ఫెయిల్ Age: 25 సం॥లోపు గుంటూరు లోకల్ వారు మాత్రమే. 90599 90901.

పొన్నూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 hrs. డ్యూటీ, భోజనం+ వసతి ఉచితం. ✆ 74164 50245.

రిసెప్షనిస్ట్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: Inter above Kwikko Digital Pvt. Ltd. 3/18 Brodipet, Guntur. 79976 77444, 92933 24487.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

ప్రముఖ సంస్థనందు పర్మినెంట్‌గా Job చేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అర్హతగల యువకులు కావలెను. బేసిక్ ఇన్‌కమ్ 8 వేలు, శిక్షణ తరువాత 25 వేలు సంపాదన+ బైక్+ ఫుడ్+ రూమ్ సదుపాయం. సం॥ సెల్: 9000449325.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

న్యూస్ ఇండియా రాజకీయ, సామాజిక, సంచలన జాతీయ మాసపత్రికకు జిల్లా రిపోర్టర్లు/ సిటీ/ పట్టణ రిపోర్టర్లు యాడ్ ఎగ్జి॥లు/ ప్రాంఛైజీలు కావలెను. ✆ 9177911069/ 9492114052

MARKETING / SALES

Sales Executive required for marketing ISO 9001 Engine oils Delta Private limited company min. 3years sales experience two wheeler is must. apply to: sagarpetro@gmail.com

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

FACULTY / TEACHERS

Wanted Energetic Math Teacher (High School). Immediate Placement. The Crossword School Guntur. ✆ 9951766633

ACCOUNTING

టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) విజయవాడలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ✆ 9292959527.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Cropo-rate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

Hugh Openings in Medical Transcription Du.QA for Hyderabad Office based Job. Cont: 9030030179 salman.k@mindmapconsulting.com

TOURS & TRAVELS



Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆలపాటి.. అభివృద్ధికి చిరునామా

✧ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ✧ తెనాలిలో మాజీమంత్రి వెంకట్రామయ్య జయంతి సభ

తెనాలి(మారీస్‌పేట), న్యూస్‌టుడే: మాజీ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు ఆలపాటి వెంకట్రామయ్య అభివృద్ధికి చిరునామాగా నిలుస్తారని, ఆయన స్ఫూర్తిగా నేటి తరం ముందుకు సాగాలని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం తెనాలి చావాస్ కల్యాణ మండపంలో ఆలపాటి వెంకట్రామయ్య శత జయంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలపాటి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి, సి. హెచ్. బాబావలి రచించిన 'ఆలపాటి వెంకట్రామయ్య జీవన సాఫల్యం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభలో మాట్లాడుతూ ఉపరాష్ట్రపతిగా పదవి చేపట్టాక తొలిసారిగా పవిత్ర గడ్డ తెనాలి మట్టి పరిమళాలను ఆస్వాదించే అవకాశం రావడం శుభకరమన్నారు. ఆంధ్రాప్యారిస్‌గా పేరుగాంచిన తెనాలి ప్యారిస్ మాదిరి నాటకరంగానికి వన్నె తెచ్చిందన్నారు. తెనాలి మధ్య నుంచి మూడు కాలువలు ప్రవహించడం కూడా ప్యారిస్‌ను గుర్తుకు తెస్తుందన్నారు. చైతన్యానికి, ఉద్యమాలకు మారుపేరుగా చెప్పుకునే తెనాలి గడ్డపై రచయితలు కొడవటిగంటి, త్రిపురనేని, బొల్లిముంత, చలం, వంటి మహనీయులు, కాంచనమాల, శారద, కృష్ణ వంటి నటీనటులు మహోన్నత వ్యక్తులుగా ఆంధ్రాప్యారిస్ పేరును సార్థకం చేశారన్నారు. జిల్లా సహకార బ్యాంకు, మున్సిపల్ ఛైర్మన్‌గా, మంత్రిగా, డీసీసీ అధ్యక్షునిగా పనిచేసిన వెంకట్రామయ్య వందేళ్ల జీవిత కాలంలో చేయలేని అభివృద్ధి పనులను చేసి తన జీవితాన్ని చరిత్ర పుటల్లో నిలుపుకున్నారన్నారు. రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో ఎక్కువ పదవులు చేపట్టి, ప్రతిపదవికి వన్నె తెచ్చిన ఘనత ఆలపాటి వెంకట్రామయ్యకు దక్కుతుందన్నారు. మారుమూల గ్రామంలో జన్మించి, భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎదిగిన వెంకయ్య నాయుడు ఆలపాటి విగ్రహావిష్కరణ చేయడం ద్వారా ఎంతో గొప్ప విషయమన్నారు. రాష్ట్ర విభజన నష్టాలను, కష్టాలను పూడ్చేందుకు అవిశ్రాంత కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు దిల్లీలో కేంద్రమంత్రిగా వెంకయ్యనాయుడు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. శాసన సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆతరానికి చెందిన మనిషి గౌరవాన్ని కాపాడటానికి ఈతరానికి చెందిన మరో గొప్ప వ్యక్తి రావడం అభినందనీయమన్నారు. భాషను భూషణంగా చేసుకున్న వెంకయ్య నాయుడు విలువలకు పెద్ద పీట వేసిన వ్యక్తన్నారు. మాజీ ఎమ్మెల్యే, ఆలపాటి మనుమరాలు డాక్టర్ గోగినేని ఉమ సభకు స్వాగతం పలుకుతూ ఆలపాటి కుటుంబమంటే పదిమందికే సొంతం కాదని, దానిని ఒక విశ్వ విశ్వవిద్యాలయంలా తీర్చిదిద్దారని గుర్తుచేసుకున్నారు. వెంకయ్య నాయుడు గురించి మాట్లాడుతూ అలుపెరగని గళం, ఆయన ప్రతి మాటా ఒకవరం అన్నారు. కార్యక్రమంలో శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాద్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎంపీ గల్లా జయదేవ్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, యడ్లపాటి వెంకట్రావు, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆలపాటి కుటుంబ సభ్యులు డిఎల్ఎన్ ప్రసాద్, ఎం.బాబూరావు, తులసి, గోగినేని లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహానికి నమస్కరిస్తున్న వెంకయ్యనాయుడు

తపాలా శాఖలో ఆధార్ కేంద్రం

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి బ్రాడీపేటలోని హెడ్ పోస్టాఫీసులో శనివారం ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని జీఎస్టీ డైరెక్టరేట్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ అడిషినల్ కమిషనర్ వి.నాగేంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ప్రజల అవసరాలకు తగినట్లు తపాలా శాఖ రూపుదిద్దుకుంటోందని చెప్పారు. ఆధార్ కార్డుల్లో చిరునామా, ఇతర తప్పులు సరిదిద్దుకోవటం, చరవాణి సంఖ్య, మెయిల్ అనుసంధానం తదితర సేవలకు తపాలా శాఖను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట తపాలా శాఖ గుంటూరు డివిజన్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, ప్రధాన తపాలాధికారి కె.దయానంద్, ఇన్‌స్పెక్టర్లు మల్లేశ్వరరావు, జి.హనీ తదితరులున్నారు.



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాగేంద్రరావు, సత్యనారాయణ తదితరులు

'నకిలీ పత్రాలతో పనిచేసేవారిని తొలగించాల్సిందే'

బాపట్ల, న్యూస్‌టుడే : వ్యవసాయ శాఖలో నకిలీ పత్రాలతో పనిచేస్తున్న అధికారులను ప్రభుత్వం తక్షణమే తొలగించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. బాపట్లలో ఏజీ కళాశాల విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు రైతు సంఘం తరపున రాష్ట్ర నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .జీవో నం.64ను రద్దు చేయాలన్న విద్యార్థుల డిమాండ్ న్యాయమైందన్నారు. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి నకిలీ పత్రాలతో పని చేస్తున్న అధికారులను కాపాడటానికే జీవో నం.64ను తెచ్చారన్నారు. ఐసీఏఆర్ అక్రిడేషన్ లేని కళాశాలల్లో చదివిన వారికి ఏవోలు, ఏఈవోలుగా ఉద్యోగాలు ఇవ్వరాదన్నారు. నకిలీ పత్రాలతో పనిచేస్తున్నవారికి పదోన్నతులు కల్పించాలని చూడటం దారుణమన్నారు. సీఎం చంద్రబాబును కలిసి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇన్ని రోజులుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా వ్యవహరించడం సరికాదన్నారు. అనంతరం కళాశాల ఏడీతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.గురవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీవీ ప్రసాద్, గురవయ్య, రమేష్‌బాబు, విద్యార్థులు

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యా సంస్థల్లో పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి వచ్చే నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను డీఎంఈ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని ఆయన అందులో పేర్కొన్నారు.

47 మండలాల్లో వర్షపాతం వివరాలు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని 47 మండలాల్లో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 15.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అధికంగా వినుకొండ-56.4, శావల్యాపురం-48, ఫిరంగిపురం-43.4, ప్రత్తిపాడు-43.2, యడ్లపాడు-41.2, నాదెండ్ల-40.2, బొల్లాపల్లి-39, నూజెండ్ల-39, చిలుకలూరిపేట-35.4, నిజాంపట్నం-31.2, దుర్గి-30.6, పెదనందిపాడు-28.8, వెల్దుర్తి-25.6, మాచర్ల-24.6, కర్లపాలెం-22.4, రేపల్లె-19.2, నర్సరావుపేట-17, రొంపిచర్ల-17, బెల్లంకొండ-16.4 మిల్లీ మీటర్ల వంతున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

రైల్వే డీఓఎంగా రాంబాబు

గుంటూరు రైల్వే: గుంటూరు రైల్వే డివిజన్‌కు డివిజనల్ ఆపరేషన్స్ మేనేజరు (కో-ఆర్డినేషన్)గా వి.రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన సికింద్రాబాద్‌లో డీఓఎం(గూడ్స్)గా పనిచేసేవారు. అక్కడి నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు.

ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం మే నెలలో నిర్వహించిన ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదలయ్యాయి. మార్కులు జాబితా, ఇతర వివరాలను దూరవిద్య కేంద్రం అంతర్జాలంలో ఉంచినట్లు ఉపరిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పునర్ మూల్యాంకన కోసం ఒక్కో పేపరుకు రూ.960లను సెప్టెంబరు ఏడో తేదిలోపు చెల్లించాలని సూచించారు.


ఏఎన్‌యూలో పర్యటించిన యూజీసీ బృందం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించేందుకు యూజీసీ బృందం పర్యటించింది. స్వచ్ఛత మిషన్‌లో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్లను పరిశీలించేందుకు ముగ్గురు సభ్యుల బృందం శనివారం వచ్చారు. యూజీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, పూణెకు చెందిన భారతీ విద్యాపీఠ్ నుంచి రాజారామ్, తెలంగాణ నైపుణ్యాభివృద్ధి సంస్థ సంచాలకులు స్వామి ఈ బృందంలో ఉన్నారు. ఏఎన్‌యూలోని ఆర్ట్స్, కామర్స్, న్యాయ, వ్యాయామ కళాశాలలో ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ చేపడుతున్న చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4 వరకు పరిశీలన కొనసాగింది. యూజీసీ, ఏఐసీటీఈ బృందాలు సేకరించిన సమాచార నివేదికను కేంద్ర మానవ వనరుల శాఖకు ఇస్తామని, నెల రోజుల్లో ఫలితాలు వచ్చే అవకాశముందని తెలిపారు.

హాయ్ బుజ్జీ!!

మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!



✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!

విదేశం... విశేషం!





దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

మంచి మాట

మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరిపేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?


జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

అక్షరాలా బొమ్మ



జవాబులు: చిలిపి ప్రశ్న: మొదటి అక్షరం! అవే పదాలు : 1. నునుపు 2. నుదురు 3. పురుగు

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ



బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.

వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంబంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– కె.బాలబ్రహ్మం, పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరికరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్లు చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరికరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– కిళ్లి లక్ష్మణ్, ఏరువాక కేంద్రం, విజయనగరం

ఖజానాకు చిల్లు

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులు అక్రమాలకు పాల్పడటం వల్లే కాకుండా కొన్ని నిబంధనలకు విరుద్ధమైన చెల్లింపులు జరిపి అంతిమంగా ప్రభుత్వం నష్టపోయేలా వ్యవహరించారు. గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఒప్పంద ఉద్యోగులకు 2010 పీఆర్‌సీ బకాయిలు సుమారు రూ.కోటిన్నర దాకా చెల్లించారు. ఇది నిబంధనలకు విరుద్ధమైన చెల్లింపులని ఇప్పటికే గుంటూరు విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇలా వరుస అక్రమాలతో ఖజానాశాఖ ప్రతిష్ఠ మసకబారుతుంటే ఉన్నతాధికారుల్లో చలనం ఉండటం లేదు. దర్యాప్తు పేరుతో అక్రమార్కులను వెనకేసుకొస్తున్నారనే అపవాదను మూటగట్టుకుంటున్నారు.

ప్రభుత్వోద్యోగులు నెలవారీ జీతాల బిల్లులు, టీఏ, డీఏ బిల్లులు, వాహనాల ఇంధన బిల్లులు, ఇతరత్రా వ్యయాలకు సంబంధించిన బిల్లులు, ఉపకారవేతనాలు, బోధనా రుసుములు ఇవన్నీ కూడా ఖజనాశాఖ (ట్రెజరీ) ద్వారానే ఆమోదం పొందుతాయి. ఈ నేపథ్యంలో ఖజానాశాఖలో పనిచేసే ఉద్యోగులు నికార్సుగా ఉంటే తప్ప నిధుల సక్రమ వినియోగం జరగదు. కానీ ఓ ఉద్యోగి వేరే ఉద్యోగికి చెందిన పాస్‌వర్డుతో ఈ దుర్వినియోగానికి పాల్పడ్డారు. సహచర ఉద్యోగుల పేరుతోనే అవకతవకలకు పాల్పడుతుంటే తామెలా ఉద్యోగం చేయగలమని కొందరు అధికారులు వాపోతున్నారు. గుంటూరు జిల్లా ఖజానా కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు సబ్‌ట్రెజరీ అధికారుల పేరుతో మొత్తం రూ.10 లక్షలకు పైగా బినామీ ఖాతాల్లోకి మళ్లించి సదరు ఉద్యోగి ఈ మొత్తాన్ని సొమ్ము చేసుకున్నారు. తీరా ఇది విచారణలో వెలుగులోకి రావటంతో సదరు ఉద్యోగి వెంటనే అప్రమత్తమై ఆ మొత్తాన్ని ఇటీవల తిరిగి ఖజానాశాఖకు జమచేయించినట్లు తెలుస్తోంది.

కంప్యూటర్ పరిజ్ఞానమే పెట్టుబడి..: గుంటూరు, తెనాలిల్లో చోటు చేసుకున్న రెండు అవకతవకలను పరిశీలిస్తే కంప్యూటర్‌పై బాగా అవగాహన ఉన్న వారే రెండోకంటికి తెలియకుండా అక్రమాలకు ఒడిగట్టినట్లు తెలుస్తోంది. శాఖలో కారుణ్య నియామకాలు, గుమ్మస్తాల నుంచి పదోన్నతుల ద్వారా ఎస్‌టీఓ, ఏటీఓలుగా అయిన వారిలో చాలా మందికి ఆయా పద్దులను పాస్ చేయటానికి కంప్యూటర్ వినియోగం ఇప్పటికీ తెలియటం లేదు. గత ఏడాదిన్నరగా చూస్తే ఖజానా బిల్లులు చెల్లింపు విషయంలో ఎన్నో నూతన కంప్యూటర్ విధానాలు అమల్లోకి వచ్చాయి. ఈ విధానాలపై సమగ్ర శిక్షణ ఇవ్వకుండా వెంటనే అమలు చేయాలని సూచిస్తోంది. ఇది కంప్యూటర్‌పై పరిజ్ఞానం లేని వారికి శాపం అవుతుంటే కంప్యూటర్‌పై అవగాహన ఉన్న వారికి ఇదే వరంగా మారుతోంది. కంప్యూటర్‌పై అవగాహన ఉన్న ఉద్యోగుల సహకారం తీసుకునే క్రమంలో కొన్నిసార్లు పొరపాటున ఉద్యోగులు తాము వినియోగించే కంప్యూటర్ పాస్‌వర్డు, సిస్టమ్ లాక్ సైతం చెప్పేస్తున్నారు. దీంతో అలవోకగా కొందరు అక్రమాలకు ఒడిగట్టి చివరకు అమాయకులైన ఉద్యోగులను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. మచిలీపట్నంలో కూడా ఎస్‌ఎల్‌వీ రిజిస్టర్‌లో చెక్కుల వివరాలు నమోదు చేయాల్సిన ఖజానా ఉద్యోగి వాటిని ఎలా నమోదు చేయాలో తెలియక వేరే శాఖ ఉద్యోగిని వేయమని ఆ రిజిస్టర్ అందజేయగా ఇదే అదనుగా అతను ఆ చెక్కులను తీసుకుని తనకు చెందిన బినామీ ఖాతాల్లో జమ చేసుకున్నారు. గుంటూరు జిల్లాలో ఈతరహా అక్రమాలు డెల్టా, పల్నాడులోని కొన్ని సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో కూడా జరిగాయని, అయితే అవన్నీ వెలుగులోకి రాకుండా ఎక్కడికక్కడ లాబీయింగ్ చేస్తున్నారని శాఖాధికారి ఒకరు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు జిల్లాల్లోని ఖజానా కార్యాలయాల్లో సమగ్ర విచారణ జరిపిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి రావని ఉద్యోగ వర్గాలు అంటున్నాయి.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ - 139, చికెన్ స్కిన్‌లెస్ - 163.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ -139, చికెన్ స్కిన్‌లెస్ - 163.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 91, 99, 110, చికెన్ విత్ స్కిన్- 176, చికెన్ స్కిన్‌లెస్- 186.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్
రైతు ధర రూ. 3.59 పై॥.
★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

ఉప రాష్ట్రపతికి ఆత్మీయ సత్కారం

మంగళగిరి, న్యూస్‌టుడే: ఉపరాష్ట్రపతికి వెంకయ్యనాయుడుకు రాజధాని అమరావతిలో ఘనమైన ఆతిథ్యం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున జరిగిన సన్మాన కార్యక్రమం ఆసాంతం తెలుగుదనం ఉట్టిపడేలా సాగింది. తెలుగుగడ్డపై పుట్టిన తనకు ఉపరాష్ట్రపతిగా దక్కిన గౌరవం ఒక ఎత్తైతే అచ్చ తెలుగులో మాట్లాడుతూ వేదికపైన వారంతా ఆప్యాయతతో తనను చూడటం మరింత ఆనందాన్ని ఇచ్చిందని వెంకయ్యనాయుడు మురిసి పోయారు. గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభా వేదిక వద్దకు ఉపరాష్ట్రపతి చేరుకోగానే విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. వెంకయ్య ప్రసంగం వినేందుకు యువత ఉత్సాహం చూపారు. ఉదయం పదిగంటలకే విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చారు. వెలగపూడి సచివాలయం వద్ద పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మంగళగిరి, ఉండవల్లి కూడలి నుంచి వచ్చే రహదారుల్లో అడుగడుగునా బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది.



ఉపరాష్ట్రపతికి వెంకటేశ్వరుని ప్రతిమ అందజేస్తున్న సీఎం చంద్రబాబు

బెటాలియన్ సిబ్బంది సాదర స్వాగతం : మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు 6వ బెటాలియన్ పోలీసు బ్యాండ్‌తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి వెంకయ్యనాయుడు గౌరవవందనం స్వీకరించారు. బెటాలియన్ నుంచి వచ్చిన 110 మంది సిబ్బంది, బ్యాండ్ సిబ్బంది ముందుగానే నిర్దేశించిన ప్రాంగణంలో సిద్ధంగా ఉన్నారు. డీజీపీ నండూరి సాంబశివరావు ప్రత్యేక పోలీసు బెటాలియన్ డి.ఐ.జి. గోగినేని విజయకుమార్, కమాండెంట్ బత్తుల శ్రీరామమూర్తికి పలు సూచనలు చేశారు.

అచ్చమైన తెలుగులోనే ప్రసంగాలు: వేదికపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేష్‌కుమార్‌తో పాటు ప్రతి ఒక్కరు తెలుగులోనే ప్రసంగించారు. తొలుత ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేష్‌కుమార్ స్వాగతం పలుకుతూ తెలుగులో ప్రసంగించగా, గవర్నర్ నరసింహన్ కూడా తెలుగులోనే ప్రసంగించారు. ప్రతి ఒక్కరు తెలుగులోనే ప్రసంగించటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్వయంగా చెప్పారు.

రహదారి పొడవున భద్రతా ఏర్పాట్లు: సభ జరిగే ప్రాంతానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో విద్యార్థులు తీసుకువచ్చిన బస్సులకు పార్కింగ్ ఇచ్చారు. మంగళగిరి, ఉండవల్లి వరకు రహదారి పొడవునా పోలీసులు రక్షణ ఏర్పాట్లు చేశారు. సభా ప్రాంగణం ద్వారాల వద్ద డీఎస్పీ.స్థాయి అధికారి బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నృసింహుడి సేవలో గవర్నర్ నరసింహన్

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ నరసింహన్ శనివారం సాయంత్రం శ్రీపానకాలస్వామిని దర్శించుకున్నారు. శ్రీవారికి పానకం నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దిగువ సన్నిధి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి చేరుకున్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎ.బి.శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి మండేపూడి పానకాలరావు గవర్నర్ నరసింహన్‌కు సాదర స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద ఆలయ ప్రధాన అర్చకస్వామి పద్మనాభాచార్యులు, ఉపప్రధాన అర్చకస్వామి నల్లూరి శ్రీరామచంద్రభట్టాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.


చిలకలూరిపేట పండరీపురంలో రథంపై వినాయకుడు


పేటలోని పద్మశాలిబజారులో ఆకట్టుకుంటున్న వినాయకుని ప్రతిమ


నరసరావుపేటలో కొలువుదీరిన మట్టి గణపతి


గురజాలలోని పాత పాతేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద గణనాథుడు

మండపాలలో కొలువై..

విశిష్ట పూజలందుకుంటున్న వినాయకులు

ఆధ్యాత్మికత నెలవై

గుంటూరు జిల్లా రూరల్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో వినాయక నవరాత్రులు పురస్కరించుకుని గణనాథులు ప్రత్యేక పూజలందుకుంటున్నారు. ఆయా మండపాలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కొన్నిచోట్ల పర్యావరణ వినాయకులు కొలువై భక్తులను ఆశీర్వదిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలతో ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది. వైవిధ్యమైన ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి.


వినుకొండలో పూజలందుకున్న పాండురంగ విఠల గణేష్‌ప్రతిమ


రేపల్లె : రైలుపేటలోని వర్తక సంఘం ఆధ్వర్యంలో పెద్దమార్కెట్ వద్ద రూ.3,80,000 నగదుతో అలంకరించిన విఘ్నేశ్వరుడి విగ్రహం


బాపట్లలోని పటేల్‌నగర్‌లో...


వినుకొండ బోసుబొమ్మ సెంటర్‌లో..


కర్లపాలెంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 900 కొబ్బరికాయలతో రూపొందించిన గణపతి విగ్రహం


రెంటచింతలతో మట్టి వినాయకుడికి పూజలు

పోలీసు కార్యాలయంలో చవితి వేడుకలు




జిల్లా పోలీసు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు తన కుమారుడితో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. - న్యూస్‌టుడే , గుంటూరు నేరవార్తలు